ప్రజాశక్తి

బుధవారం 23 జులై 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

రూ.110 కోట్లతో రహదారుల నిర్మాణం

- స్కాముల వైసిపి చేసేవన్నీ దుష్ప్రచారాలే
- చంద్రబాబుపై బురదజల్లే ప్రయత్నం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి నియోజకవర్గ పరిధిలో రూ.110 కోట్లతో రహదారులు నిర్మించినట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు - కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ కూటమి ప్రభుత్వమని గత ప్రభుత్వ హయాంలో రోడ్లు కనీసం మరమ్మతులకు కూడా నోచలేదన్నారు. కనీసం తట్ట మట్టి వేసిన పాపాన కూడా పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.5.10 కోట్లతో నిర్మించనున్న వెంపరాల - మైలవరం బీటీ రోడ్డు, .55 లక్షల జలజీవన్ మిషన్‌కు ముందుగా మంత్రి శంకుస్థాపన చేశారు. వెంపరాల-మైలవరం తారు రోడ్డును ఐదు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తానని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.పంచాయతీరాజ్, నాబార్డ్, ఆర్ అండ్ బి నిధులతో ఈ రోడ్లను నిర్మిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క కిలోమీటర్ రోడ్డును కూడా వేయలేదని విమర్శించారు. రోడ్ల వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ చర్యలతో ప్రస్తుతం రోడ్లు వేయాలన్నా కష్టంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి రోడ్ల నిర్మాణ పనులను చేపట్టామని మంత్రి పేర్కొన్నారు. పట్టణాలు, నగరాలతో సమానంగా గ్రామాలు, మారుమూల పల్లెలకూ మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వైసిపి నాయకులు లిక్కర్ స్కామ్‌తో పాటు అన్ని రకాల స్కాముల్లో ఇరుక్కుని కొట్టుమిట్టాడుతున్నారని మంత్రి వివరించారు. స్కాముల పేరుతో ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకున్న

▶ 3లో

ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

పార్క్ స్థలంలో చట్టవిరుద్ధంగా..

కల్యాణ మండపం

- షాపింగ్ కాంప్లెక్ నిర్మాణం
- భజన- గ్రంథాలయం పేరుతో ఏళ్ల తరబడి కోట్లలో వ్యాపారం
- మంగమూరు డొంకలో అయ్యప్ప సంఘం నిర్వాహకం
- పత్యామ్నాయ స్థలం అప్పగించని వైనం
- లీజులు ఎగవేత
- ఎమ్మెల్యే దామచర్లకు స్థానికుల ఫిర్యాదు

పార్క్ స్థలంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

మంగమూరు రోడ్డులో ఇపుడు గది పది లక్షలకుపైనే ధర పలుకుతోంది. అలాంటి చోట కోట్ల విలువైన స్థలాన్ని ఎప్పుడో పూర్వం ఓ సంఘం లీజుపేరుతో పొందారు. స్థానికులు ఈ స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. ఖాళీగా ఉన్నందున కొందరు ఘనులు భక్తి భజన,గ్రంథాలయం నిర్వహణ పేరు చెప్పి ఆ స్థలాన్ని మున్సిపాలిటీ ద్వారా స్వాధీనం చేసుకున్నారు. అప్పట్లో పాలకులను ప్రసన్ననం చేసుకుని దాన్ని సొంతం చేసుకున్నారు. లీజు అగ్రిమెంటులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు. అయితే అందుకు భిన్నంగా ఆ స్థలంలో అయ్యప్ప స్వామి గుడికట్టారు. అంతటితో ఆగలేదు. దానికి ఆనుకునే భారీ కళ్యాణ మండపాన్ని నిర్మించారు. దాని కింద భాగాన రోడ్డువైపున భారీ షాపింగ్ కాంప్లెక్స్ కట్టారు. ఇవన్నీ చట్టవిరుద్ధంగా అక్రమంగా కట్టినవే. తాము పార్కు కోసం కేటాయించుకున్న స్థలంలో చట్ట విరుద్ధంగా చేపట్టిన ఈ నిర్మాణాలపై స్థానికులు చాలా కాలంగా చేస్తున్న పోరాటానికి అధికారుల నుంచి స్పందన లేదు. వారి అభిప్రాయాలు బుట్టదాఖలయ్యాయి. ఇపుడున్న పరిస్థితుల్లో ఏసీ కళ్యాణ మండపాల అద్దెలు ఎలా ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. కోట్లలో వ్యాపారం చేస్తున్నారు. భజన లేదు.భక్తీ

▶ 3లో

గ్రంథాలయం, భజన మందిరం పేరుతో ఏర్పాటు చేసిన బోర్డు

పొగాకు కొనుగోలు కేంద్రాల్లో

అధికార పార్టీ నేతల తిష్ట

- నల్లబర్లీ పొగాకు కొనుగోలులో జోక్యం
- పట్టించుకోని అధికారులు
- చిన్న, సన్నకారు, కౌలు రైతుల ఇక్కట్లు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రభుత్వం రైతుల మేలు కోసం ఓ నిర్ణయం తీసుకున్నప్పుడు అధికార పార్టీ నేతలు కూడా అందుకు అనుగుణంగా వ్యవహరించాలి. నిబంధనల మేరకు నడుచుకుంటే రైతులందరికీ మేలు జరుగుతుంది. అలా కాకుండా తమకు, తమ వారికే లబ్ధి కలగాలన్న స్వార్థంతో వ్యవహరిస్తే రైతులను ఆదుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యం బూడిదలో పోసిన పన్నీరులా అవుతోంది. జిల్లాలో నల్లబర్లీ పొగాకు కొనుగోళ్ల వ్యవహారం గాడి తప్పింది. అధికార పార్టీ నేతల జోక్యంతో చిన్న, సన్నకారు, కౌలు రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు. తమ వర్గానికి చెందిన రైతుల పొగాకునే ముందుగా కొనుగోలు చేయాలని అధికారపార్టీ నేతలు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. రైతులు ఎంత పొగాకు పండించినా కొనుగోలు చేస్తామని పొగాకు కంపెనీల ప్రతినిధులు గ్రామాల్లో మీటింగులు పెట్టి మరీ చెప్పారు. దీంతో రైతులు విస్తారంగా నల్లబర్లీ పొగాకు సాగు చేశారు. గతేడాది లాభాలు రావడంతో ఈ ఏడాది కూడా కూడా లాభాలు వస్తాయని రైతులు బర్లీపొగాకు సాగు చేశారు. బాపట్ల జిల్లాలో 66,814 ఎకరాల్లో నల్లబర్లీ సాగు చేశారు.తీరా పంట చేతికి వచ్చే సమయంలో కంపెనీల ప్రతినిదులు మొఖం చాటేశారు. మార్చిలో పొగాకు కొనుగోళ్ళు ప్రారంభించాల్సి ఉంది. పొగాకు

▶ 3లో

పొగాకు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

శ్రమ జీవుల ఆశాజ్యోతి అచ్యుతానందన్

▶ 4లో

పంటల బీమాపై అవగాహన కల్పించాలి

▶ మెయిన్ 6లో

ప్రతి ఒక్కరూ ఓ కుటుంబాన్ని దత్తత తీసుకోవాలి

ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ యదీద్యా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మంగళవారం పీ-4 కార్యక్రమంపై అవగాహన కల్పించే సమావేశం ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీ-4 ఒక మార్గదర్శకత్వం మాత్రమే కాదు అది నిరుద్యోగం, ఆకలితో బాధపడే పేద ప్రజల జీవితాలను మార్చే ఒక ఉద్యమం. ప్రతి ఒక్క వైద్యులు, ఆరోగ్య సిబ్బందిగా మనం ఒక్కో కుటుంబాన్ని దత్తత తీసుకొని, వారికి ఆరోగ్యంతో పాటు జీవనోపాధిలో మార్గదర్శనం చేయాలని పిలుపునిచ్చారు. దత్తత తీసుకునే కుటుంబాల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడమే కాక వారికి అవసరమైన ఆరోగ్య సేవలు సమయానుసారంగా అందేలా చూడాలన్నారు. గ్రామీణ స్థాయిలో నివసించే అనాథలు, వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు వంటి వర్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ శేఖర్ నాయక్, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ రాజేష్ మనోహన్ ఖన్నా, డాక్టర్ షేక్ ముబీన, డాక్టర్ విజయకుమారి, డాక్టర్ వినయ్‌తో పాటు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా

నోటీసు

ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

D.O.P.No. 27/2022

బత్తుల @ పోలుగంగు మేరీ కుమారి ...పిటీషనరు

Vs

బత్తుల మధుకర్-C ...రెస్పాండెంటు

To.

బత్తుల మధుకర్-C,
S/o. క్రిస్టోఫర్, ప్రైవేట్ ఎంప్లాయి,
గొల్లపాలెం, చీరాల, బాపట్ల జిల్లా.

పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన పిటీషనరు పై తెలిపిన నంబరు పిటీషన్ను మీ నుండి విడాకులు కోరుచూ దాఖలు చేసి యున్నది. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్ననూ పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది: 01-08-2025 ఉదయం గం. 10.30 ని॥లకు హాజరు పడి మనవి చేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు పై పిటీషన్ను కోర్టువారు తీర్మానించెదరు అని తెలుసుకొనేది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

G. విజయబాబు
పిటీషనరు తరుపు అద్వకేటు,
ఒంగోలు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No.s 461/2023, 462/2023 & 463/2023

IN

O.S.No.12/2004

యామని వెంకటరత్నం & ఇతరలు ...పిటీషనర్స్

Vs

సాదినేని హరిబాబు & ఇతరలు ...రెస్పాడెంట్స్

ప్రకటన

To:

R-3 :
శిరిగిరి శ్రీలక్ష్మి, W/o రమణయ్య,
అనుబ్రోలువారిపాలెం, పమిడిపాడు,
కోరిశపాడు మండలము, బాపట్ల జిల్లా,

ఈ దావా లో చనిపోయిన రెండవ ప్రతివాది సాధినేని నాగేశ్వరరావు వారసురాలిగా చేర్చుమని పై నంబరు పిటీషన్స్ లలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్య పూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై పిటీషన్స్‌లలో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టు వారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం తేది.31-07-2025 నీకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు పై కోర్టువారి ఏదుట స్వయముగాగాని వకీలు ద్వారాగాని హాజరయి పై దావా లో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పై దావా ను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియ జేయడమయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్ బాబు,
పిటీషనర్స్ తరపు న్యాయవాదులు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 513/2023

పోకా సుధాకర్ ...వాది

వర్సస్

కొప్పరపు శ్రీనివాసులు చనిపోతే అతని వారసులు
కొప్పరపు లక్ష్మి కుమారి వగైరాలు ...ప్రతివాదులు

To.

ప్రతివాదుల చిరునామా :
D1) కొప్పరపు లక్ష్మి కుమారి భర్త లేట్ శ్రీనివాసులు, హిందూ, వ్యాపారం, వయస్సు 45 సంవత్సరాలు.
D2) కొప్పరపు వైకుంఠ వాసు తండ్రి లేట్ శ్రీనివాసులు, హిందూ, విద్యార్థి, వయస్సు 21 సంవత్సరాలు.
D3) కొప్పరపు మధులిక తండ్రి లేట్ శ్రీనివాసులు, హిందూ, వ్యవసాయం, వయస్సు 19 సంవత్సరాలు.
D4) కొప్పరపుఅఖిలేశ్వరి తండ్రి లేట్ శ్రీనివాసులు, మైనర్ అయినందున నేచురల్ గార్డెనయిన తల్లి కొప్పరపు లక్ష్మి కుమారి భర్త లేట్ శ్రీనివాసులు, హిందూ, వ్యాపారం, వయస్సు 45 సంవత్సరాలు.
ప్రతివాదులందరి చిరునామా 2-75,
మెయిన్ రోడ్, పొదలకొండపల్లి గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 23-07-2025 వ తేదీ వాయిదా వున్నది. కావున మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని॥లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం. రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

దావా సమన్లు

మహారాజశ్రీ గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, పర్చూరు

OS. No. 216/2024

Between:

గొత్తల నరసింహారావు ...వాది

And

మంగనెల్లూరి శ్రీమతి & ఇతరులు ...ప్రతివాదులు

టు:
1) మంగనెల్లూరి సునీల్, S/o మంగనెల్లూరి సుబ్రహ్మణ్యం తూర్పు జబారు, స్వర్ణ గ్రామము, కారంచేడు మండలం బాపట్ల జిల్లా. (రెండవ ప్రతివాది)
2) మంగనెల్లూరి అనిల్ కుమార్ S/o. మంగనెల్లూరి సుబ్రహ్మణ్యం తూర్పు జబారు, స్వర్ణ గ్రామము, కారంచేడు మండలం బాపట్ల జిల్లా. (మూడవ ప్రతివాది)

పై నెంబరు దావాను మీపై మరియు మంగనెల్లూరి శ్రీమతి పై రిజిష్టరు మార్టిగేజ్ బాకీ రాబట్టుకొనుటకు పై వాది మీ పై పైకోర్టులో దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో మీ ఇరువురికి ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ తీసుకోనందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీ ఇరువురికి తెలియజేయునది ఏమనగా ది. 29-07-2025న ఉదయం గం. 10.30 ని.లకు పై నంబరు దావాలో పై శ్రీ కోర్టు వారిముందు మీరు స్వయంగా గాని మరియు వకీలుద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకొనవలసినదిగా లేనియెడల మీ పరోక్షమునందు దావాను విచారించి తీర్మానము చేయబడునని ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది :
ది : 29-07-2025
పర్చూరు
తేది : 23-07-2025

ఇట్లు
ఆర్. వెంకటేశ్వరరెడ్డి
అడ్వకేట్, చీరాల

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 514/2023

మారంరెడ్డి గురెడ్డి ...వాది

వర్సస్

కొప్పరపు శ్రీనివాసులు చనిపోతే అతని వారసులు
కొప్పరపు లక్ష్మి కుమారి వగైరాలు ...ప్రతివాదులు

To.

ప్రతివాదుల చిరునామా :
D1) కొప్పరపు లక్ష్మి కుమారి భర్త లేట్ శ్రీనివాసులు, హిందూ, వ్యాపారం, వయస్సు 45 సంవత్సరాలు.
D2) కొప్పరపు వైకుంఠ వాసు తండ్రి లేట్ శ్రీనివాసులు, హిందూ, విద్యార్థి, వయస్సు 21 సంవత్సరాలు.
D3) కొప్పరపు మధులిక తండ్రి లేట్ శ్రీనివాసులు, హిందూ, వ్యవసాయం, వయస్సు 19 సంవత్సరాలు.
D4) కొప్పరపుఅఖిలేశ్వరి తండ్రి లేట్ శ్రీనివాసులు, మైనర్ అయినందున నేచురల్ గార్డెనయిన తల్లి కొప్పరపు లక్ష్మి కుమారి భర్త లేట్ శ్రీనివాసులు, హిందూ, వ్యాపారం, వయస్సు 45 సంవత్సరాలు.
ప్రతివాదులందరి చిరునామా 2-75,
మెయిన్ రోడ్, పొదలకొండపల్లి గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 25-07-2025 వ తేదీ వాయిదా వున్నది. కావున మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని॥లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం. రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I. A. No: 383/2024

I. A. No: 384/ 2024 &

I. A. No: 385/2024

IN

A. S. No: 2/2021

రావిపాటి వెంకటేశ్వర్లు వగైరా ...పిటీషనర్లు / అప్పిలెంట్లు

And

రావిపాటి పిచ్చియ్య (డైడ్) వగైరాలు ...రెస్పాండెంట్లు

నోటీసు

To.

R 11 : సయింపు దత్త పవన్ తండ్రి ప్రసాద్
నాగన్నపాలెం, మద్దిపాడు,మండలం, ప్రకాశం జిల్లా.

1) I. A No: 383/2024

పై నంబరు అప్పీలులోని ఏడవ రెస్పాండెంట్ సయింపు కోటేశ్వరమ్మ చనిపోయిన కారణముగా ఆమెకు వారసులుగా మిమ్ములని మరి కొంతమందిని సమయములోపు చేర్చలేకపోవడం వలన అప్పీలు సదరు ఏడవ రెస్పాండెంట్ పై ఎబెట్ చేయగా సదరు ఉత్తర్వులను రద్దు చేయమని కోర్టులో జరిగిన ఆలస్యమను క్షమించమని కోరుచూ పై నెంబర్ పిటిషన్ దాఖలు చేయడమైనది.

2) I. A. No: 384/2024

సదరు ఏడవ రెస్పాండెంట్ పై ఉన్న ఎబెట్ మెంట్ రద్దు చేయమని కోరుచూ పై నెంబర్ పిటిషన్ దాఖలు చేయడమైనది.

3) I. A. No: 385/2024

చనిపోయిన ఏడవ రెస్పాండెంట్‌కు వారసులుగా నిన్ను మరి కొంతమందిని పై అప్పీలులో రెస్పాండెంట్లుగా చేర్చమని కోరుచూ పిటిషన్ దాఖలు చేయడమైనది. పై మూడు పిటిషన్లు మీ నోటీసు నిమిత్తం తేది: 20.8.2025కి వాయిదా వేసినారు. కోర్టు వారి ఆదేశములు ప్రకారం మీకు నోటీసు ఈ ప్రకటన ద్వారా పంపడమైనది. కావున పై తేదీన అనగా తేది: 20.8.2025న పై కోర్టు ఎదుట ఉదయం 10:30 నిమిషములకు హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పిటిషన్లు మీ పరోక్షమందు తీర్మానం కాగలవు.

వాయిదా తేది 20.8.2025

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో//

ఇట్లు
వెలగపూడి సుబ్రహ్మణ్యం
పిటిషనర్ల తరపు న్యాయవాది
అద్దంకి, బాపట్ల జిల్లా.

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 220/22024

Between :-

కరి సత్యనారాయణరావు ...వాది

V/s

తన్నీరు రాంబాబు ...ప్రతివాది

To.

తన్నీరు రాంబాబు, S/o. సుబ్బయ్య
Near Amrutha Eye Hospital, పొదిలి గ్రామం
(పొదిలి DMC)

పై నెంబరు దావా లో ప్రతివాది అయిన మీకు దావా సమన్లు మీకు ఎన్నిసార్లు పంపిననూ జారీ కానందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై నెంబరు దావా మీహాజరు నిమిత్తం ది 29/07/2025 నకు వాయిదా అయి ఉన్నది. కావున పైన ఉదహరించిన మీరు పై కోర్టు నందు ది : 29/07/2025 న ఉదయం గం10- 30.ని.లకు హాజరు అయి మీ వాదనను దాఖలు చేసుకొనని యెడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

వాయిదా :- 29/7/2025

ఇట్లు
కొల్లా నరేంద్ర కుమార్
వాది తరుపు న్యాయవాది
Cell No: 9440638201

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO 521/2023

IN

O.S.NO 514/2023

మారంరెడ్డి గురెడ్డి ...పిటిషనర్ / వాది

వర్సస్

కొప్పరపు శ్రీనివాసులు చనిపోతే అతని వారసులు
కొప్పరపు లక్ష్మి కుమారి వగైరాలు
...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To.

రెస్పాండెంట్/ ప్రతివాది చిరునామా :
కొప్పరపుఅఖిలేశ్వరి తండ్రి లేట్ శ్రీనివాసులు,
మైనర్ అయినందున నేచురల్ గార్డెన్ తల్లి
కొప్పరపు లక్ష్మి కుమారిభర్త లేట్ శ్రీనివాసులు,
హిందూ, వ్యాపారం, వయస్సు 45 సంవత్సరాలు
2-75, మెయిన్ రోడ్, పొదలకొండపల్లి గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 25-07-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం. రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు,
ప్రకాశం జిల్లా.

IN THE COURT OF THE HON'BLE
I ADDITIONAL JUNIOR CIVIL JUDGE
PRAKASAM DISTRICT AT : ONGOLE

O.S.NO. 393 of 2024

Between:

Mrs.Shaik Noorjahan Begum
and others ...Plaintiffs

AND

Mrs. Shaik Khajabiandothers
...Defendants

To,

Mrs.Shaik Shamshad,
D/o. Late Shaik Ahmed,
Aged about 57 years, Occ: Housewife,
R/o Plot no.37-1-160,
Near Gopi Krishna Hall, Islampet-2,
Ongole, Prakasam District - 523001

Take the notice that the plaintiffs have filed suit for Partition and Separate Possession against the defendants Herein. You are hereby directed to appear before THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, PRAKASHAM DISTRICT AT ONGOLE on 08-08-2025 at 10.30 am in respect of the above case as otherwise, the matter will be declared in your absence

MAREDDY NARENDRA REDDY
ADVOCATE,
R.P. Road, ONGOLE,
Cell 9705541224

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 577/2023

దోగిపర్తి హరిప్రసాద్ ...వాది

వర్సెస్

పువ్వాడ వేణుమాధవ్ ...ప్రతివాది

టు,

పువ్వాడ వేణుమాధవ్, తండ్రి: మురళీక్రిష్ణ,
వయసు: 45 సం॥లు, వ్యాపారం, 10వ వార్డు,
డోర్ నెం: 10/995బి, మార్కాపురం టౌన్,
ప్రకాశం జిల్లా.

పైన తెలిపిన దావాలో నీవు ప్రతివాదివై ఉన్నావు. నీపై వాది బాకీ రాబట్టుకొనుటకు దావా వేసినారు. పై నెంబరు దావాలో కోర్టు వారు నీకు అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ కాలాయాపన చేయడం వలన శ్రీ కోర్టు వారు నీ యొక్క హాజరు నిమిత్తం తేదీ: 25-07-2025కి వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పైన తెలిపిన కోర్టులో మీరు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వల్లపునేని కాశయ్య,
అడ్వకేట్,
మార్కాపురం.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO 1842/2023

IN

O.S.NO 513/2023

పోకా సుధాకర్ ...పిటిషనర్ / వాది

వర్సస్

కొప్పరపు శ్రీనివాసులు చనిపోతే అతని వారసులు
కొప్పరపు లక్ష్మి కుమారి వగైరాలు
...రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To.

రెస్పాండెంట్/ ప్రతివాది చిరునామా :
కొప్పరపుఅఖిలేశ్వరి తండ్రి లేట్ శ్రీనివాసులు,
మైనర్ అయినందున నేచురల్ గార్డెన్ తల్లి
కొప్పరపు లక్ష్మి కుమారి, భర్త లేట్ శ్రీనివాసులు,
హిందూ, వ్యాపారం, వయస్సు 45 సంవత్సరాలు
2-75, మెయిన్ రోడ్, పొదలకొండపల్లి గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 23-07-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం. రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P 54/2023 IN O.S 226/2022

జజం వెంకటరమణ ...డి.హెచ్.ఆర్

వర్సస్

అయ్యపురాజు నాగాదుర్గ వీరజనేయులు చనిపోయారు
అతని 2వ తరగతి చట్టపరమైన వారసులు
అయ్యపురాజు రాజేంద్రకుమార్ ..జె.డి.ఆర్

జె.డి.ఆర్ చిరునామా :

జె.డి.ఆర్) అయ్యపురాజు రాజేంద్రకుమార్ తండ్రి చలపతి రావు, హిందూ, వ్యవసాయము, వయసు సుమారు 55 సం.లు, కొమరోలు గ్రామం మరియు పోస్టు, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

డిక్రీ హోల్డర్ ద్వారా వేలం కోసం దాఖలు చేసిన పై పిటిషన్‌లో దరఖాస్తు దాఖలు చేయబడిందని మీకు తెలియజేయబడినది మరియు మీరు వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా సముచితంగా సూచించబడిన మరియు అన్ని మెటీరియల్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వగలరని కోర్టుకు హాజరు కావాలని దీని ద్వారా తెలియజేస్తున్నాము. వేలంపై పిటిషన్‌కు సంబంధించి వాయిదా 4వ తేదీ ఆగష్టు నెల 2025సం॥ లో ఉన్నది. మీరు ఈ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు నాటి వేలం పద్ధతులను నిర్ణయించడానికి ఏర్పాటు చేయబడింది లేని చో మీ పరోక్షమందు పిటిషను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

తేదీ: 22-07-2025
స్థలం : గిద్దలూరు

ఇట్లు
శ్రీ షేక్ యాసిన్ భాషా,
డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్,
గిద్దలూరు.

పొగాకు కొనుగోలు కేంద్రాల్లో అధికార పార్టీ నేతల తిష్ట

(మొదటిపేజీ తరువాయి)

జూన్ వరకూ కొనుగోళ్లు ప్రారంభం కాలేదు. అక్కడక్కడ అరకొర కొనుగోళ్లు చేశారు.రైతుల వద్ద 74 వేల మెట్రిక్‌టన్నుల నల్లబర్లీ నిల్వలు ఉండిపోయాయి. ఈ క్రమంలో ఏపి రైతుసంఘ నేతలు సమస్యను పూర్తి స్థాయిలో పరిశీలన చేసి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు.పొగాకు రైతుల వరుస ఆందోళనలు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి ఫలితంగా ప్రభుత్వం పొగాకు రైతుల సమస్యలపై కీలక నిర్ణయం తీసుకుంది. మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోళ్లకు శ్రీకారం చుట్టింది. జిల్లాలో దశల వారీగా 12 కొనుగోలు కేంద్రాలు చేశారు. మంగళవారం నాటికి 1,600 మంది రైతుల నుంచి రూ.29 కోట్ల విలువైన 3,250 మెట్రిక్ టన్నుల పొగాకును కొనుగోలు చేశారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోళ్లు చేయిస్తున్నప్పటికీ కొనుగోలు కేంద్రాల వద్ద అధికార పార్టీ నేతలు తిష్ట వేస్తున్నారు. తమ వర్గీయుల పొగాకునే ముందుగా కొనుగోలు చేయాలని అధికారుల, సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో గత్యంతరం లేక అధికారులు నేతలు చెప్పిన రైతుల పొగాకునే కొనుగోలు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. దీంతో సన్నచిన్నకారు, కౌలు రైతులకు చెందిన పొగాకు నిల్వలు వారి వద్దే ఉండిపోయాయి. ప్రస్తుతం వర్షాలు పడుతున్న ప్రస్తుత తరుణంలో పొగాకును కాపాడుకునేందుకు అవకాశం లేక అవస్థలు పడుతున్నారు. పొగాకు కొనుగోలు విషయంలో విచక్షత కొనసాగుతుందని వారు చెబుతున్నారు. ఆన్‌లైన్ ద్వారా పొగకు కొనుగోళ్లు అని చెబుతున్నప్పటికీ కొనుగోలు కేంద్రాల వద్ద అధికార పార్టీ నేతలు పెత్తనం చెలాయిస్తున్నారు. దీంతో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది.అధికారులు మాత్రం చివరి ఆకు వరకూ కొనుగోలు చేస్తామని చెబుతున్నారు. కొనుగోళ్లు ఆలస్యం అయితే పొగాకు నాణ్యత దెబ్బతింటుందని సన్నచిన్నకారు, కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు బయ్యర్లు చేస్తున్న మాయాజాలం కారణంగా రైతులు నష్టపోతున్నారు.క్వింటాకు వెయ్యి చొప్పున ఇస్తే అదనపు ధర వేస్తామని చెబుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పొగాకు పండించే అన్ని ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. పేద, కౌలు రైతుల పొగాకు ముందుగా కొనుగోలు చేయాలని, పొగాకు నాణ్యత శాతాన్ని బట్టి ధర ఇవ్వాలని కోరుతున్నారు. అమ్మకానికి తెచ్చిన పొగాకు బేళ్లను వెనక్కి తిప్పి పంపకుండా కొనుగోలు చేయాలని కోరుతున్నారు. పొగాకు కంపెనీలు ఇచ్చిన హామీ మేరకు పూర్తి స్థాయిలో పొగాకు కొనేలా కంపెనీలపై ఒత్తిడి తేవాలని కోరుతున్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన పొగాకు సంబంధించిన నగదును వెంటనే ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

గడప గడపకూ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-హనుమంతుని పాడు

పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలో వేములపాడు, కూటగుళ్ల, ముప్పళ్లపాడు తదితర గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రభుత్వం ఏడాది పాలనలోనే చెప్పిన మాట ప్రకారం ప్రతి పథకాన్ని అందజేసినట్లు తెలియజేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పథకాలు రానివారు సచివాలయం దగ్గరికి వెళ్లి ఏ సమస్య వలన పథకం రాలేదో తెలుసుకొని తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలాన్ని కూడా ఏడాది కాలంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మురహరి నరసయ్య, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, గాయం రామిరెడ్డి, కోటపాటి శేషయ్య, మల్లెల తిరుపతయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, రాజా రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-వెలిగండ్ల : మండలంలోని పి.రాళ్లపల్లి, గన్నవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ (ఇంచార్జ్) జైనులాబ్దిన్, ఏవో తమ్మినేని శిల్ప, ఉద్యాన వన శాఖ అధికారి విష్ణు ప్రియ పాల్గొన్నారు. వ్యవసాయ ఏడిఏ జైనులాబ్దిన్ మాట్లాడుతూ ప్రతి రైతు పంట వేసిన తర్వాత ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. కంది, సజ్జ, మినుము, వరి, ఎర్ర మిరప, పంటలకు నోటిఫైడ్ క్రాప్ కు ప్రీమియం కట్టుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది షేక్ యాస్మిన్, లత్‌శ్రీ, రైతులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం రూరల్: అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత కలిగి అర్హుల జాబితాలో పేర్లు లేని రైతులు ఈనెల 23లోపు రైతు సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని ఏఓ బి.మధుబాబు తెలిపారు. మండలంలోని చింతలపాలెం, కొండ బోయినపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పి.శ్రీనివాసులు, వివిఎ ఎన్ రమేష్, రైతులు పాల్గొన్నారు.

టంగుటూరు: జమ్ములపాలెం, కాకుటూరివారి పాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రకాశం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అలవాటు చేసుకోవాలన్నారు. ఉద్యాన శాఖ అధికారి తేజ మాట్లాడుతూ మామిడి తోటల్లో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో డి.యుగంధరరెడ్డి సర్పంచ్ కొమ్మినేని సుబ్బయ్య, అన్నబత్తిన రమేష్ బాబు, రావిపాటి కృష్ణ, విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకుల మెహరున్నిసా బేగం, ప్రియాంక, ప్రావీణ్య పాల్గొన్నారు.

రూ.110 కోట్లతో రహదారుల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ నేతలు ప్రజల్లోకి వెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై బురద జల్లే కార్యక్రమం చేపట్టారని ఆయన ఆరోపించారు. దొంగ కార్యక్రమాలు పెట్టి ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ వికృత చర్యలను ప్రజలు కూడా ఖండించాలన్నారు. మోసం పేరుతో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. వైసీపీ నేతలు తమ ఉనికిని కాపాడుకునేందుకు డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ హయాంలో సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. సుమారు 65 లక్షల మందికి పైగా లబ్దిదారులకు ఏడాదికి రూ.33 వేల కోట్లను పింఛన్లుగా అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం ద్వారా ఒకే రోజు రూ.10,000 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.ఉచితంగా గ్యాస్ అందిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించిందన్నారు. వైసీపీ చర్యలతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, సంక్షేమ ఫలాలను లబ్దిదారులకు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పార్క్ స్థలంలో కల్యాణ మండపం

(మొదటిపేజీ తరువాయి)

లేదు. గ్రంథాలయం నిర్వహణ అంతకన్నా లేదు.ఇదే శంకరనారాయణ కళ్యాణ మండపంగా ఇపుడు నడుస్తోంది. మంగమూరు రోడ్డులో రంగరాయుడు చెరువు చెంతనే ఈ సముదాయాలు ఉన్నాయి. లీజు సమయం కూడా ముగిసింది. లీజులు , ప్రత్యామ్నాయ స్థలం అప్పగించలేదు. గతం లో మున్సిపల్ అధికారులు ఓసారి నోటీసులు ఇచ్చి మౌనం దాల్చారు. వాస్తవానికి ఇది పక్కా మున్సిపల్ ఆస్తిగానే ఉంది.ఇటీవల ఆ ప్రాంతానికి ఇంటింటికీ కార్యక్రమంలో వెళ్లిన ఎమ్మెల్యే దామచర్ల దృష్టికి స్థానికులు ఈ విషయాన్ని తీసుకుపోయారు. స్థలపురాణం, అక్రమ నిర్మాణాల గురించి ఆయనకు వివరించారు.


ఆర్.ఒ.సి నెం.5528/2016

తేది:24.07.2017

పబ్లిక్ నోటీసు

(సెక్షన్ 124 మరియు 148, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, నగరపాలక సంస్థ చట్టము ననుసరించి)

విషయము: ఒంగోలు నగరపాలక సంస్థ – శ్రీ అయ్యప్ప సేవా సంఘం, మంగమూరు డొంక వారికి ఎల్ పి. నెం.2/74, వార్డు నెం.4, మంగమూరు డొంకలో గల 15938 చ॥ అడుగుల విస్తీర్ణముగల స్థలము లీజుకు ఇచ్చుట – గురించి

***

ఒంగోలు పట్టణ ఎల్ పి. నెం.2/74, వార్డు నెం.4, మంగమూరు డొంకలో గల 15938 చ॥ అడుగుల విస్తీర్ణముగల స్థలమును 1984వ సంవత్సరములో శ్రీ అయ్యప్ప సేవా సంఘం వారి కోరికమేరకు సి.ఆర్ నెం.176, తేది.29.06.1984, పురస్కరించుకొని 25 సంవత్సరములు కాలపరిమితిగాను సంవత్సరమునకు రూ॥ 50/- చొప్పున అద్దె ప్రతిపాదిక కౌన్సిల్ రిజల్యూషన్ ఆనాటి మున్సిపల్ కౌన్సిల్, ఒంగోలు వారి ప్రభుత్వమునకు ప్రతిపాదన పంపగా ప్రభుత్వము వారు జి.ఒ.యం.యస్ నెం.365, తేది 09.06.1984 కొన్ని షరతులతో ముఖ్యముగా దేవాలయములు నిర్మించరాదని ప్రభుత్వ షరతులతో అద్దె ప్రతిపాదిక ఆమోదించియున్నారు. సదరు స్థలము నందు శ్రీ అయ్యప్ప సేవా సంఘము వారు శ్రీ అయ్యప్ప స్వామి గుడి మరియు కళ్యాణ మండపము నిర్మించియున్నారు. సదరు లీజు కాలపరిమితి తేది 04.10.2009తో ముగిసినందున వారు నిర్మించిన కట్టడములతో నగరపాలక సంస్థ వారికి స్వాధీన పరచవలెను, అయితే శ్రీ అయ్యప్ప సేవా సంఘం వారు పై స్థలమునకు బదులుగా అంతే విస్తీర్ణం గల స్థలమును నగరపాలక సంస్థ పరిధిలో ఇచ్చుటకు నిర్ణయించుకొని దానిపై సానుకూల ఉత్తర్వులు యివ్వవలసిందిగా కోరియున్నారు. అయితే వారికి సంబంధించిన గౌరవ హైకోర్టు తీర్పు రిట్ పిటీషన్ నెం. 15188/2016, తేది 31.01.2007 తీర్పును అమలుచేయునక్కర్లేదని భావించదమైనదిగా డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఉత్తర్వులు ఆర్.ఒ.సి నెం.11022/13/2016–జె యస్.ఇ.సి– సిడియమ్ఎ, తేది.24.11.2016న తెలియజేసియున్నారు మరియు సదరు విషయమును పబ్లిక్ నోటీసు ద్వారా ప్రజలకు అదేవిధముగా శ్రీ అయ్యప్ప సేవా సంఘం వారి నుంచి అభిప్రాయాలు సేకరించవలసినదిగాను మరియు కౌన్సిల్ తీర్మానమును పంపవలసినదిగా కోరియున్నారు. కనుక దీనిపై ప్రజల అభిప్రాయము కోరడమైనది.

కమీషనరు
ఒంగోలు నగరపాలక సంస్థ

అధికారులు అందజేసిన నోటీసు

మంగమూరు రోడ్డులో ప్రస్తుతం అయ్యప్పస్వామి గుడి ఉన్న స్థలమే ఇది. 1984లో ఎల్పి నెంబరు2/74లో 15,938 చదరపు అడుగుల విస్తీర్ణాన్ని అయ్యప్పసేవా సంఘం విన్నపం మేరకు 25 సంవత్సరాల కాలపరిమితికి గానూ సంవత్సరానికి రూ.50 అద్దెప్రాతిపదికన అప్పగించారు. అప్పట్లో మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేశారు. ఆ స్థలంలో దేవాలయం ఇతర నిర్మాణాలు ఏమీ చేపట్టవద్దని షరతులు కూడా పెట్టారు. అయితే భిన్నంగా ఇక్కడ కళ్యాణ మండపం కట్టారు. ముందు గుడి కట్టారు.తర్వాత మిగతా నిర్మాణాలు చేపట్టారు. అనుమతులు భజనా సంఘం, గ్రంథాలయం పేరుతో తీసుకున్నారు. ఇవేవీ నడవటంలేదు. పేరుకే వీటి బోర్డులు ఉన్నాయి. మున్సిపల్ అధికారులు చూసీచూడ నట్లుగా వదిలేశారు. దానికి అనుబంధంగా రోడ్డు ఫేసుకు 8 షాపులు కట్టారు. భారీగా అద్దెలు వసూలు చేస్తున్నారు. రాజకీయ అండదండలతో నిర్వాహకులు తమ కు ఎలాంటి అడ్డులేకుండా చూసుకున్నారు. తమ వ్యాపారాలను చక్కగా చేసుకుంటున్నారు. లీజు కాలపరిమితి 2009లో ముగిసింది. రెన్యువల్ చేయాలని మళ్లీ మున్సిపల్ అధికారులను కోరారు. స్థలం భారీగా ధరలు పెరగడంతో అప్పటి కలెక్టర్ ఓ ప్రతిపాదన చేశారు. ఈ స్థలానికి ప్రత్యామ్నాయంగా మున్సిపల్ పరిధిలో రెట్టింపు స్థలాన్ని కేటాయించాలని సూచించారు. అంతేకాకుండా కళ్యాణ మండపం కట్టిన స్థలం మార్కెట్ విలువపై గజానికి రూ.0.15శాతం లీజు కూడా మున్సిపాల్టీకి చెల్లించాలని ఆదేశించారు. అయితే ఎక్కడో ఎందుకూ పనికి రాని స్థలం చూపించారు. అధికారులు దాన్ని తిరస్కరించారు. తర్వాత మున్సిపాల్టీకి మార్కెట్ వ్యాల్యూపై లీజు కూడా చెల్లించనందున లక్షల్లో ఆదాయం చేజారింది. ఇలా అన్ని రకాలుగా మున్సిపాల్టీకి ఎగనామం పెట్టారు. స్థానికులు పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని భజనలు, గ్రంథాలయాలు పేరుతో కాజేసి భారీ షాపింగ్ కాంప్లెక్సులు, కళ్యాణ మండపాలు నగరం నడిబొడ్డున కట్టారు. రాజకీయ పలుకుబడితో ఈ వ్యవహారాన్ని బయటపడకుండా కాపాడుకుంటూ వస్తున్నారు. స్థలం విలువ పెరగడంతోపాటు అక్కడ కళ్యాణ మండపంలో జరిగే కార్యక్రమాల వల్ల మైకులు శబ్దం, రాకపోకలు,ట్రాఫిక్ సమస్యలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ అంశాలపైనే స్థానికులు గతంలో అధికారులకు ఫిర్యాదులు చేసినా వారు పట్టించుకోలేదు. ఇపుడు ఎమ్మెల్యే జనార్ధన్ దృష్టికి తీసుకుపోయారు. అక్రమ కట్టడాలను తొలగించాలని కోరారు. కోట్లు విలువైన ఈ నిర్మాణ సముదాయాలన్ని పార్కుకు కేటాయించిన మున్సిపల్ స్థలంలోనే ఉన్నందున తక్షణం స్వాధీనం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలు ఆస్తిగా ఉన్న ఈ కళ్యాణ మండపం కనీసం సామాన్యులకైనా ఉచితంగా ఇస్తున్నారా? అంటే ఏమీలేదు. పెళ్ళిళ్ళతోపాటు అనేక ప్రైవేటు వ్యాపార కార్యక్రమాలకు అద్దెకు ఇస్తున్నారు. లక్షలు వసూలు చేస్తున్నారు. పేదలు ఎక్కడైనా ప్రభుత్వ స్థలంలో ఉండేందుకు గుడిసె వేసుకుంటే ఆఘమేఘాలపై పీకేస్తారు. అదే పెద్దలైతే కోట్లు విలువ చేసే స్థలాలు ఏదో పేరుతో కట్టబెడతారనడానికి ఇదే నిదర్శనం. కార్పోరేషన్ అధికారులు దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

సబ్‌స్టేషన్ నిర్మాణం వేగవంతం చేయాలి

జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న సబ్‌స్టేషన్‌ను జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ మంగళవారం పరిశీలించారు. తూర్పునాయుడుపాలెంలో సబ్ స్టేషన్ నిర్మాణం జరుగుతుంది. సబ్ స్టేషన్ నిర్మాణం వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ ఆదేశించారు. వీరి వెంట టంగుటూరు తహశీల్దార్ ఆంజనేయులు, తూర్పునాయుడుపాలెం సర్పంచి తల్లపనేని రవికుమార్, విద్యుత్ ఈఈ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-దర్శి : హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్‌పార్టీ దర్శి నియోజకవర్గం సమన్వయకర్త కైపు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ రాష్ట్రంలో అన్ని విధాలా ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతగాని కూటమి ప్రభుత్వం అన్నారు.

ప్రకటన

నా క్లయింటు TATA CAPITAL LIMITED, విశాఖపట్నం, రిప్రజెంటెడ్ బై మేనేజర్ వారి సంజాయిషి పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా

ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని శ్రీ బాలగాని బాలకిషోర్‌గారు మరియు సిహెచ్. లక్ష్మీ తిరుపతమ్మగారు ది 16-04-2025న బాపట్ల సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 2669/2025గా రిజిస్టర్ కాబడిన దానపట్టా దస్తావేజు రీత్యా దాఖలు పొందిన షెడ్యూలు ఆస్తిని సర్వ, సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో నిర్వివాదముగా అనుభవించుచున్నారు.

ఇట్టి స్థితిలో ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని శ్రీ బాలగాని బాలకిషోర్‌గారు మరియు సిహెచ్.లక్ష్మీ తిరుపతమ్మ గారు హామీగా ఉంచి ఋణ సౌకర్యం పొందుట కొరకు TATA CAPITAL LIMITED, విశాఖపట్టణం వారికి అభ్యర్థన చేసియున్నారు.

కావున ఎవరికైనను ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై గాని, ఎవరికైనను, చట్టరీత్యా చెల్లదగు క్లయిములు గాని, మరియు ఏ విధమయిన అభ్యంతరములు గాని ఉన్నయెడల, వారు ఈ ప్రకటన తేది నుండి 07 రోజులలోపుగా లిఖిత పూర్వక ఆధారములతో తెలియపరచగలరు. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గాని రాని యెడల, షెడ్యూలు ఆస్తిని నిర్వివాద ఆస్తిగా ఎంచి, నా క్లయింటు షెడ్యూలు ఆస్తిని హామీగా స్వీకరించి, ఋణ సదుపాయము కలుగజేయుదురు. అటుపిమ్మట వచ్చు ఎట్టి అభ్యంతరములు, క్లయిములుగానీ, చట్టపరంగా బైండు చేయజాలవని, నా క్లయింటు షెడ్యూలు ఆస్తిపై పొందు హామీ మరియు తనఖా హక్కులను భంగము చేయజాలవనియూ ఇందుమూలముగా తెలియజేయుటమైనది.

షెడ్యూలు : బాపట్ల జిల్లా, తూర్పు బాపట్ల గ్రామం, బాపట్ల మండలం, బాపట్ల గ్రామపంచాయితీకి చెందినట్టి మొత్తము విస్తీర్ణం ఎకరా $0.03^{1/2}$ సెంట్లు లేక 169.4 చ॥గ॥లు లేక 142.29 చ॥మీ॥లు గల స్థలంలో నిర్మించిన 749 చ॥అ॥లు విస్తీర్ణం, డి.నెం.824 గల ఆర్.సి.సి. శ్లాబ్ ఇల్లు, అసిస్మెంటు నెం. 340, పాత డో.నెం. 4-280రు, కొత్త డో.నెం. 2-140రు గల ఖాళీ స్థలంలో కూడిన ఆర్.సి.సి. శ్లాబ్ ఇల్లు కలదు.

తూర్పు : బి.గుదరంకమ్మ మరియు ఇతరు జాయింటు రహదారి
దక్షిణం : బి.వెంకట కృష్ణారావుగారి ఇల్లు
పడమర : కె.వెంకటేశ్వరరావు గారి ఇల్లు
ఉత్తరం : తిరుపతమ్మ గారికి ఈ దినమున రాసిన దానపట్టా ద్వారా వచ్చిన ఇల్లు

V(G) VIJAYA, Advocates
Flat No. 104, Ground Floor,
Shree Ganesh Enclave, Dondaparthi
Near Yerukamamba Temple, VSP-530016
Cell : 9848282374, 8106523333, 9848286374

బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

పామూరు బ్రాంచి, ప్రకాశం జిల్లా.

ఋణగ్రహీతలకు బకాయి తిరిగి చెల్లించమని అడ్వాన్స్ నోటీసు

డియర్ సార్ / మేడమ్,
ఋణగ్రహీత: సూరిపోగు అజయ్, తండ్రి: ప్రభాకర్ నల్లమడుగుల, 1-55, ప్రకాశం, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్-523112.

రి: మీ బంగారు ఆభరణాల లోన్ అకౌంట్ నెం. 79510600000048
ఎన్.పి.ఏ తేది: 01.05.2025, బకాయి మొత్తం: ది. 07.07.2025 నాటికి రూ. 2,60,000/- + వర్తించని మరియు సర్వీసు చేయని వడ్డీ + పైనా ఉంటే ఇతర ఛార్జీలు, వడ్డీ రేటు: 8.65% సంవత్సరానికి.

మేము మీకు తెలియజేయునది ఏమనగా, మీరు గడువు తేదీలోగా బకాయిలు చెల్లించనందున, పైన పేర్కొన్న మీ ఋణ ఖాతా పైన పేర్కొన్న తేదీలలో నిరర్థక ఆస్తిగా (NPA) వర్గీకరించబడినది.

అందువల్ల, పైన పేర్కొన్న తేదీలలో నిరర్థక ఆస్తిగా మారిన పైన పేర్కొన్న మొత్తాలు మరియు వర్తించేయని వడ్డీని, ఆ తేదీ నుండి చెల్లింపు వరకు పైన పేర్కొన్న వార్షిక వడ్డీ రేటుతో, అదనపు వడ్డీతో కలిపి, సంబంధిత నోటీసు తేదీ నుండి 21 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరడమైనది.

మీరు మా వద్ద తాకట్టు పెట్టిన బంగారాన్ని బహిరంగ వేలం ద్వారా ప్రైవేటు ఒప్పందం ద్వారా విక్రయించుకోవచ్చు. ఇతర వివరాల కోసం దయచేసి: బ్రాంచ్ మేనేజర్, పామూరు బ్రాంచి, ప్రకాశం జిల్లా వారిని సంప్రదించండి.

తేది: 22-07-2025, స్థలం: పామూరు. బ్రాంచి మేనేజర్

కామ్రేడ్ అచ్యుతానందన్‌కు ఘన నివాళి

బాపట్లలో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

అద్దంకిలో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - బాపట్ల

రాజకీయాల్లో సోషలిజం మాత్రమే ప్రత్యామ్నాయమని, సోషలిజం కోసం తన జీవితం చివరి వరకు పోరాడిన సిపిఎం అగ్ర నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి కొండయ్య అన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో అచ్యుతానందన్ చిత్రపటానికి మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ అచ్చుతానందన్ కోరుకున్న ఆశయాల సాధన కోసం సిపిఎం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, కె నాగేశ్వరరావు, కె శరత్, సుభాషిణి, ఆటో యూనియన్ నాయకులు బుచ్చిరాజు పాల్గొన్నారు.

రేపల్లె : కేరళ మాజీ సిఎం కామ్రేడ్ విఎస్ అచ్యుతానందన్ మృతికి స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి సీహెచ్ మణిలాల్ మాట్లాడుతూ కేరళలో వివిధ పోరాటాలకు నాయకత్వం వహించిన సమర్థ వంతమైన కమ్యూనిస్టు నాయకుడు, ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో పని చేశారని అన్నారు. కేరళ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడని అన్నారు. 1964 సిపిఎం వ్యవస్థాపకుల్లో ఒకరుగా కేంద్ర కమిటీకి ఎన్నికయ్యాడు. 1985లో పోలిట్ బ్యూరో సభ్యులు అయ్యారు. రెండు సార్లు ప్రతిపక్ష నాయకునిగా, 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా పనిచేశారని అన్నారు. సిపిఎం ప్రజా ఉద్యమాల్లో తుదిశ్వాస విడిచే వరకు, ప్రజా సంక్షేమం కోసమే ధ్యేయంగా పనిచేసిన నేత అన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం సిపిఎం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు కెవి లక్ష్మణరావు, వై కిషోర్, కె ఆశీర్వాదం, వై నవీన్, కె రమేష్, జి దానియేలు, యు రామకృష్ణ ప్రసాద్, ఎం వెంకటేశ్వరరావు, కె చిట్టిబాబు పాల్గొన్నారు.

అద్దంకి : కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ మృతి సిపిఎంకు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. స్థానిక సుందరయ్య భవన్లో అచ్చుతానందన్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, కావూరి రఘు చంద్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం అగ్ర నేత కామ్రేడ్ విఎస్ అచ్యుతానందన్ చిత్రపటానికి సిపిఎం నాయకులు నివాళి అర్పించారు. సిపిఎం మండల నాయకులు మురుగుడు సత్యనారాయణ మాట్లాడారు. సిపిఎం నాయకులు నాగమల్లేశ్వరరావు, శ్రీనివా సరావు, అహరోను, దానియేలు, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

మేదరమెట్ల : కేరళ మాజీ సిఎం, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు విఎస్ అచ్యుతానందన్ మృతి పార్టీకి తీరని లోటని పలువురు సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం ఆంజనేయులు, బి దశరథ, వై రవీంద్రబాబు, జె యోహాన్ పాల్గొన్నారు.

రేపల్లెలో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

భట్టిప్రోలులో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

మేదరమెట్లలో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

దేవతోటి నాగేశ్వరరావు హఠాన్మరణం

ప్రజాశక్తి - చీరాల

పేదల సమస్యల పరిష్కారం, కార్మిక సమస్యలపై గతంలో పనిచేసిన సిపిఎం మాజీ నాయకులు కామ్రేడ్ దేవతోటి నాగేశ్వరరావు (63) మంగళవారం హఠాన్మ రణం కుటుంబ సభ్యులను కలచి వేసింది. పట్టణం లోని జాన్ పేటలో నివాసం ఉంటున్న ఆయన చీరాల లో ప్రార్థన మందిరంకు అని వెళ్ళి అక్కడ సన్నిహితు లతో మాట్లాడుతూ ఒక్కసారిగా కుప్పకూలి పోయారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. నాగేశ్వరావు మృతి విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, సిపిఎం జిల్లా నాయకులు చీకటి శ్రీనివా సరావు తదితరులు దేవతోటి నాగేశ్వరరావు మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిపిఎం, ప్రజా ఉద్యమాల్లో నాగేశ్వరరావు కృషిని గుర్తు చేసుకున్నారు. నాగేశ్వరరావు మృత దేహానికి మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు, సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు, సిపిఎం సీనియర్ నాయకులు పి కొండయ్య, ఎల్ జయరాజు, డి విజయ భాస్కర్, అవ్వారు అనిల్, సింగయ్య తదితరులు నివాళులు అర్పించారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

వినతి పత్రం అందజేస్తున్న ఉపాధి కూలీలు

ఉపాధి బిల్లులు మంజూరు చేయండి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని వెల్లలచెరువు గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలకు గతేడాది డిసెంబర్ నెల నుండి బిల్లులు ఇంతవరకు చెల్లించలేదని ఉపాధి హామీ కూలీలు చెల్ల గిరి శ్రీనివాసరావు, చెన్నమనేని ఏడుకొండలు, రావి రాజేంద్ర, చెర్రెడ్డి శివరామ కోటేశ్వరరావు తదితరులు ఎంపిడిఒ జ్యోతిర్మయికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో జాబ్ కార్డులున్న వారికి ఫీల్డ్ అసిస్టెంట్ పనులు కల్పించడం లేదని, ఉపాధిలో పనులు చేయని వారికి మస్టర్లు వేసి బిల్లులు మంజూరు చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా జ్యోతిర్మయి మాట్లాడుతూ గతంలోను వెల్లల చెరువులో ఉపాధి హామీ పనులపై ఫిర్యాదులు వచ్చాయని, విచారణ నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని అన్నారు. వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. మండలంలోని కీర్తివారిపాలెంకు చెందిన మసనం గోవిందు విద్యుత్ షాక్ తో మరణించగా ఆయన కుటుంబానికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం చెక్కు కుటుంబ సభ్యురాలు మసనం రమణకు అందజేశారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, కీర్తివారిపాలెం నాయకులు, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుతాం

పజాశక్తి - చీరాల

పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దామని శాసన సభ్యులు కొండయ్యఅన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో పట్టణంలోని వ్యాపార వర్గాలతో ఆయన మంగళవారం సమావేశం నిర్వహించారు. పి4పై చైర్మన్ మించాల సాంబశివరావు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 విధానంలో ధనవంతులు పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, పొత్తూరి సుబ్బయ్య, అబ్దుల్ రషీద్, సిఐ ఎస్ సుబ్బారావు, డిఇ టి రఘు రామ్, ఏఇ కట్టా రవికుమార్, టీపీఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహిళల రక్షణ కవచం 'శక్తి యాప్'

ప్రజాశక్తి - వేటపాలెం

గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులు అవగాహన కలిగివుండాలని చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్ఐ హరిబాబు తెలిపారు. ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు డిఎస్పీ మోయిన్ సూచనలతో సబ్ డివిజన్ శక్తి బృందం స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు శక్తి యాప్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళా సంబంధిత నేరాలు, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. మహిళలు వివరాల కోసం 79934 85111ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నెంబరుకు వీడియో కాల్, వాయిస్ కాల్, మేసేజ్ చేసిన సంబంధిత కమాండ్ కంట్రోల్ రూంకు సంకేతాలు వెళతాయని అన్నారు. హెల్ప్‌లైన్ నంబర్లు 100, 112, 1098, 181, 1930, 1972 గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన చేనేత ఏడీ రఘునంద

చేనేత ఏడీగా రఘునంద

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

చేనేత, జౌళి సంక్షేమ శాఖ సహాయ సంచాలకులుగా ఎస్ రఘునంద మంగళవారం పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ జె వెంకట మురళిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

పారిశుధ్యం మెరుగుపర్చాలి

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని పూరిమెట్ల, కెల్లంపల్లి, పెద్ద ఉల్లగల్లు గ్రామాలను కలెక్టర్ తమిమ్ అన్సారియా మంగళవారం సందర్శించారు. పారిశుధ్య పనుల నిర్వహణ, పి4 విధానంలో నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే తీరు పరిశీలించారు. వివరాలు అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. తొలుత పూరిమెట్ల గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. ప్రతిరోజు డిప్యూటీ ఎంపిడిఒ, పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఇంటింటి నుండి చెత్త సేకరణన నిర్వహణ సక్రంగా నిర్వహించాలని చెప్పారు. సేకరించిన చెత్తను ప్రాసెస్ చేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. వర్షా కాలం సీజన్ ప్రారంభమైనందున ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. త్రాగునీటి పైపులైన్లు ఎక్కడ లీకేజీ జరగకుండా చూడాలని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన రోజుల్లో ఓవర్ హెడ్ ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని, కుళాయిల ద్వారా నాణ్యమైన తాగునీరు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామస్థులతో ముఖాముఖి మాట్లాడారు. పి4 లో భాగంగా గ్రామంలో జరిగిన నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే తీరు పరిశీలించి అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బంగారు కుటుంబాల సభ్యులతో ఆమె మాట్లాడారు. అనంతరం ఆమె కెల్లంపల్లి గ్రామాన్ని సందర్శించారు. పి4 కింద 10 కుటుంబాలను దత్తతు తీసుకున్న శ్రీ నిడమానూరు శ్రీనివాసరావును ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆమె వెంట ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, జెడ్పి సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, తహశీల్దారు లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ శ్రీదేవి పాల్గొన్నారు.

అనురాధ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నాయకులు

అనురాధ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - వేమూరు

ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన మహిళా కార్యదర్శి సోమరౌతు అనురాధ పుట్టినరోజు వేడుక మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కుచ్చళ్ళపాడులో తన స్వగృహంలో వేడుక నిర్వహించారు. ఆమె పుట్టినరోజు వేడుకలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పలువురు జనసేన నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

సహాయార్థులకు అండగా నిలవాలి : జేసీ

ప్రజాశక్తి ఒంగోలు కలెక్టరేట్

మానవ సేవే మాధవ సేవగా గుర్తించి సహాయార్థులకు అండగా నిలిచేందుకు తమ వంతు బాధ్యతగా స్వచ్ఛందంగా అందరూ ముందుకు రావాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. పి4 పథకంలో భాగంగా ప్రభుత్వం గుర్తించిన బంగారు కుటుంబాలకు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. హోల్ సేల్ డీలర్స్ అసోసియేషన్స్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్స్, ఎల్‌పిజి గ్యాస్ డీలర్స్ అసోసియేషన్స్, పెట్రోల్ బంక్ ఓనర్స్ అసోసియేషన్స్, హోటల్స్, రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్స్, సినిమా థియేటర్స్ ఓనర్స్ అసోసియేషన్స్, తూనికలు - కొలతల డీలర్స్ అసోసియేషన్స్ ప్రతినిధులతో మంగళవారం ప్రకాశం భవనంలో మంగళవారం వేర్వేరుగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ పి4 పథకం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా పైస్థాయిలో ఉన్న 10 శాతం ప్రజలు, కిందిస్థాయిలో పేదరికంతో బాధపడుతున్న 20శాతం కుటుంబాలకు వివిధ రకాలుగా

మాట్లాడుతున్న జేసీ గోపాలకృష్ణ

చేయూతనిచ్చి పేదరికాన్ని ఆయా కుటుంబాలు అధిగమించేలా చూడడమే పి4 పథకం ఉద్దేశమని తెలిపారు. జిల్లాలో 74 వేల బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. ఆ కుటుంబాలను మార్గదర్శకులు దత్త తీసుకోవాలన్నారు. ఈ సమావేశాలలో డిఎస్ఒ పద్మశ్రీ, జిల్లా పౌరసరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ వరలక్ష్మి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'గురుకులం'లో నీటి కష్టాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం లోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పాఠశాలలో మూడవ తరగతి నుంచి 10వ తరగతి, ఇంటర్ తరగతులు నిర్వహిస్తున్నారు. సుమారు 500 మంది గిరిజన విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు డీప్‌బోర్లు ప్రస్తుతం పనిచేయడం లేదు. వాటి నుంచి చుక్క కూడా నీరు అందని పరిస్థితి నెలకొంది. పాఠశాలకు ప్రతి రోజూ ఎనిమిది ట్యాంకర్ల నీరు అవసరమని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు తేల్చారు. ప్రస్తుతం ఆరు ట్యాంకర్ల నీరే సరఫరా చేస్తున్నారు. ఆ నీటిని విద్యార్థులను తాగేందుకు, స్నానం చేసేందుకు, దుస్తులు ఉతుక్కునేందుకు, నిత్యావసరాలకు పొదుపుగా వినియోగించుకుంటున్నారు. అయినప్పటికీ నీరు సరిపోవడం లేదు. దీంతో విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై నీటి సమస్య తీవ్ర ప్రభావం చూపే అవకాశముంది. తగినంత నీరు లేకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.విద్యార్థుల దైనందిన కార్యకలాపాలపై, హాజరుపై కూడా నీటి ప్రభావం పడుతోంది. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించేందుకు ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల

నీటి సమస్య వాస్తవమే

పెద్దిరాజు బుడితి, ప్రిన్సిపల్

గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో నీటి సమస్య ఉన్న విషయం వాస్తవమేనని ప్రిన్సిపల్ పెద్దిరాజు బుడితి తెలిపారు. పాఠశాలలోని మూడు డీప్ బోర్లు పూర్తిగా పని చేయడం లేదన్నారు. దీంతో విద్యార్థులు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు రోజుకు ఎనిమిది ట్యాంకర్ల నీరు అవసరమని పేర్కొన్నట్లు తెలిపారు. కేవలం ఆరు ట్యాంకర్ల నీటినే పంపుతున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్య గురించి తాను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వారి ఆదేశాల మేరకు సమస్యను త్వరలో పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

మంగమ్మ కళాశాల జంక్షన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

మంగమ్మ కళాశాల వద్ద కొత్త సర్కిల్

కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్థానిక మంగమ్మ కాలేజీ జంక్షన్ వద్ద కొత్త సర్కిల్‌ను అభివృద్ధి చేయటానికి దాతలు ముందుకొచ్చినట్లు ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రముఖ వ్యాపారవేత్త శిద్దా హనుమంతరావు అందమైన సర్కిల్ ఏర్పాటుకు అయ్యే ఖర్చులు భరిస్తూ ఒంగోలు నగర అభివృద్ధిలో భాగస్వామి అవుతున్నట్లు తెలిపారు. రూ. 20 నుంచి 25 లక్షల రూపాయలతో సర్కిల్ లో ఏనుగులు, వాటర్ ఫౌంటేన్, లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మంగమ్మ కళాశాల జంక్షన్‌ను కమిషనర్ మంగళవారం పరిశీలించారు. ఒంగోలు నగరంలోని ఇతర సర్కిల్స్‌ను కూడా దాతల సహాయంతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు సూచనలతో దాతలు ముందుకువచ్చి తమవంతు సహకారం అందిస్తున్నందుకు వారందరికీ కార్పొరేషన్ తరుపున కమిషనర్ ధన్య ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

ఎస్‌పి ఎఆర్.దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బంది మంగళవారం పలు పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు, డయల్ 100/112 సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్‌టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు మరియు మహిళలపై జరిగే నేరాలపై మరియు చట్టాలు, సమాజంలో ఆడపిల్లలు/మహిళలు/యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చిస్తూ, బంగారు భవిష్యత్తు కోసం ఏవిధంగా ప్రవర్తించాలనే అంశాలను వివరించారు. ఫేక్ ఎస్ ఎంఎస్‌లు, ఒటిపి మోసాలు, బ్యాంకు పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, వాట్సప్ ఫేక్ లింకులు, ఫేక్ లోన్‌యాప్స్, కెవైసి మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాల గురించి వివరించారు. సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపాలని సూచించారు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందని గుర్తు చేశారు. క్రమశిక్షణతో చదివితే మాత్రమే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చునని తెలిపారు. రోడ్డు భద్రత విషయంలో హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం, మైనర్లు వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని చెప్పారు. పాఠశాలలు,కళాశాలల పరిసరాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 /112 కి కాల్ చేయడం ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

అగ్నివీర్, వాయు నియామకాలకు పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు యువజన సంక్షేమ శాఖ (స్టెప్) ముఖ్య కార్యనిర్వహణాధికారి పి. శ్రీమన్నారాయణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్, బోయినపల్లి, సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూట్మెంట్ ఆఫీసర్ అందించిన సమాచారం మేరకు భారత రక్షణ శాఖ త్రివిధ దళాల రిక్రూట్మెంట్‌లో అగ్నిపథ్ పథకం కింద ఈ నియామకాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మెడికల్ అసిస్టెంట్ ట్రేడ్ ఉద్యోగాలకు ఇంటర్మీడియట్, ఫార్మసీ లేదా ఆర్మీ రిక్రూట్మెంట్ పూర్తి చేసి, కనీసం 50 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని తెలిపారు. 02 జులై 2002 నుంచి 02 జులై 2007 మధ్య జన్మించినవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.తొలుత రాత పరీక్ష నిర్వహిస్తారని, అందులో ఎంపికైన వారికి శరీర ధారుఢ్య పరీక్ష ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థుల ఎత్తు కనీసం 152 సెంటీమీటర్లు, ఛాతి విస్తరణ 5 సెంటీమీటర్లు ఉండాలన్నారు. పూర్తి సమాచారం కోసం ఎయిర్మెన్ వెబ్ సైట్, లేదా అగ్నిపథ్ వెబ్‌సైట్లను సందర్శించవచ్చునని ఆయన పేర్కొన్నారు.

పొగాకు బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

ఒంగోలు రీజియన్ పరిధిలో 10870 బేళ్ల అమ్మకానికి తేగా రాగా 7,193 బేళ్ళ అమ్ముడు పోయాయి. వివిధ కారణాలు చేత 3,707 బేళ్లను తిరస్కరించారు. నల్లరేగడి నేలల పరిధిలోని ఒంగోలు1,2, వెల్లంపల్లి,టంగుటూరు, కొండపి వేలం కేంద్రాలకు 5,565 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 3,695 బేళ్లుఅమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 1870 బేళ్లను తిరస్కరించారు. కిలోపొగాకు గరిష్ఠ ధర రూ. 280, కనిష్ఠ ధర రూ.159, సరాసరి ధర రూ. 205.38 పైసలు పలికింది. లైట్ సాయిల్ పరిధిలోని పొదిలి, కనిగిరి,కందుకూరు 1,2 కలిగిరి,డిసి పల్లి కేంద్రాలకు 5,305 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 3498 బేళ్లుఅమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 1837 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ. 150, సరాసరి ధర రూ. 206.29 పైసలు పలికింది.

జెవివి జిల్లా కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా కమిటీ మంగళవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా చిగురుపాటి చిన్నాజీ, ప్రధాన కార్యదర్శిగా కాటినేని పాపారాయుడు, కోశాధికారిగా ఎం. సంజీవరావు ఎన్నికయ్యారు. నూతన కమిటీకి జాతీయ సలహా కమిటీ సభ్యులు డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల్లో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించేందుకు మండల, నియోజకవర్గ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రతి నెలా మొదటి ఆదివారం సమావేశాలు, మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించారు. మూఢనమ్మకాలపై పోరాటం కొనసాగించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ ఉపాధ్యక్షుడు గయాజ్ భాషా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లా మధు, రాష్ట్ర సహాయ కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర సమతా నాయకులు కొమ్మిరెడ్డి కొండమ్మ, రాష్ట్ర సమాచార కార్యదర్శి మీనా ధనుంజయ, వివిధ డివిజన్ల జెవివి నాయకులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపిపి నలమలపు అంజమ్మ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జిఎంపిడిఒ రాఘవేంద్ర తెలిపారు. ఈ సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు తగిన సమాచారంతో హాజరు కావాలన్నారు. అదేవిధంగా సర్పంచులు, కార్యదర్శులు సహకార సంఘ చైర్మన్లు, ఎంపిటిసిలు హాజరు కావాలన్నారు.

పొగాకుకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

మెదడు ఆరోగ్యం కోసం వ్యాయామం

ప్రజాశక్తి - పర్చూరు

ప్రపంచ బ్రెయిన్ డే సందర్భంగా ఉప్పుటూరు పంచాయతీలోని ప్రభుత్వ హెూమియో వైద్యాధికారి డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మెదడుకు సంబంధించిన వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇతర జీవులతో పోలిస్తే మానవుడికి బాగా అభివృద్ధి చెందిన మెదడు ఉండడం వల్లే మనం ఈ ప్రపంచంలోనే అత్యుత్తమమైన జీవులుగా ఉన్నామని అన్నారు. కానీ అలాంటి మన మెదడుకి ఈ రోజుల్లో మారిన జీవన శైలి, పెరుగుతున్న ఒత్తిళ్ళ వలన నిరాశ, నిస్పృహ, భయాందోళనలు, డిప్రెషన్, ఆల్జీమర్స్, షిజోఫ్రీనియా వంటి అనేక రకాల మానసిక వ్యాధులు, పక్షవాతం, ఫిట్స్, కోరియా, పార్కిన్ సోనిజం, మైగ్రేన్, మెదడు వాపు, మేనింజైటిస్, బ్రెయిన్ యాబ్సెస్, బ్రెయిన్ ట్యూమర్స్, క్యాన్సర్స్, ఎన్యూరిస్మామ్, బ్రెయిన్ ట్రామా వంటి వ్యాధులు సంభవించ కుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు, పని ప్రదేశాల్లో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని చెప్పారు. రోజూ 30 నిమిషాల పాటు వాకింగ్, వ్యాయామం, యోగ వంటివి చేయడం, అందరూ కలిసి మెలిసి శాంతి, సమాధానం, సౌభ్రాతృత్వంతో మెలగడం ద్వారా సంపూర్ణ ఆరోగ్య వంతులుగా మారవచ్చని అన్నారు.

గాత్ర కళాకారుడు మృతి

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని పాత దామవారిపాలెంకు చెందిన పఠాన్ ఆషా (50) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందాడని గాత్ర వాద్య కళాకారుల సంఘం అధ్యక్షులు జి శేషగిరిరావు తెలిపారు. గాయని పఠాన్ ఆషా కుటుంబాన్ని సంఘ సభ్యులు పరామర్శించారు. ఆమె మృతదేహంకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గాత్ర వాద్య కళాకారులు, కాలనీ వాసులు ఉన్నారు.

విత్తన శుద్ధి తప్పనిసరి

ప్రజాశక్తి - సంతమాగులూరు

వరిలో విత్తన శుద్ధి చేయుట వలన తెగుళ్లను అదుపులో ఉంచవచ్చని బాపట్ల డాట్ సెంటర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ బాలమురళిదర్ నాయక్ తెలిపారు. మండలంలోని అడవిపాలెం, వెల్లలచెరువు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పంటలపై వచ్చు తెగుళ్లపట్ల రైతులకు అవగాహన కల్పించారు. రైతులు సాగు చేసిన వరి, మొక్కజొన్న పంట పొలాలను ఆయన పరిశీలించారు. వరిలో విత్తనశుద్ధికి కార్బండిజమ్ మూడు గ్రాములు, ఒక కిలో వరి విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసి రైతులకు చూపించి అవగాహన కల్పించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు అవసరమయ్యే యాజమాన్య పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో ఎఒ షేక్ సైద, సిబ్బంది భవాని, పఠాన్ ఇమ్రాన్ ఖాన్, ఎన్ఎస్పి డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ కామాను శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

బాల, బాలికలకు సక్రమంగా పోషక ఆహారం అందజేస్తూ నిరంతరం పర్యవేక్షించాలని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిని రాధా మాధవి అన్నారు. మండలంలోని పల్లపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని చెరుకుపల్లి మండలం రాంబట్లపాలెంలోని అంగన్వాడీ సెంటర్లను ఆమె మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాల పనితీరు పర్యవేక్షించారు. సమయపాలన పాటించాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలో పిల్లలను తీర్చి దిద్దాలని ఆదేశించారు. కార్యక్రమంలో పల్లపట్ల సిడిపిఓ అనసూయ, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అద్దంకి ఎడిఎ

ప్రజాశక్తి - అద్దంకి

పొగాకుకు ప్రత్యామ్నాయంగా అపరాలు సాగు చేసుకోవాలని ఎడిఎ బి ఎఫ్రాయం తెలిపారు. మండలంలోని బొమ్మనంపాడు, జార్లపాలెం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నల్లబర్లి పొగాకు సాగు చేయవద్దని సూచించారు. ప్రస్తుతం పండించిన పొగాకు ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. తేమ శాతం 20లోపు ఉండాలని సూచించారు. ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం, గ్రీవెన్స్ నమోదు, రేపటి వరకు అవకాశం ఉందని, అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే సంబంధిత విఎఎల వద్ద నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఉచితంగా కందులు, మినుములు అందిస్తున్నామని తెలిపారు. సాగు చేసే రైతులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారిణి దీప్తి, ఎఇఒ కోటేశ్వరరావు, విఎఎలు దినేష్ సాయి, సుభాని పాల్గొన్నారు.

నగరం : వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, వ్యవసాయ అనుబంధ శాఖలతో కలిపి పొలం పిలుస్తుంది కార్యక్రమం మండలంలోని సిరిపూడి, చినమట్లపూడి గ్రామాల్లో నిర్వహించారు. ఎఒ రమేష్ బాబు మాట్లాడారు. రైతులకు వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించారు. వరి నారు మళ్లు, వెద సాగును పరిశీలించారు. కార్యక్రమంలో ఎఇఒ కె నాగ శ్రీనివాసరావు, విఎఎ ఎన్ సుధ, డి భాగ్యశ్రీ, తెలుగుదేశం నాయకులు షేక్ అబ్దుల్ మునాఫ్ పాల్గొన్నారు.

ఇంకొల్లు : మార్క్‌ఫెడ్‌కు పొగాకు అమ్ముకునేటప్పుడు పొగాకు రైతులు బేళ్లలో 20 శాతానికి తేమ మించకుండా చూడాలని ఎఒ ఎన్ మేరెమ్మ అన్నారు. మండలంలోని నాగండ్ల, సూదివారి పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రత్తి పంట బీమా చేసుకోవటానికి ఈ నెల ఆఖరు వరకు సమయం ఉందని అన్నారు. రైతులు ఒక ఎకరాకు రూ.1900 భీమా ప్రీమియం కింద చెల్లించాలని చెప్పారు. పంట నష్టపోయినప్పుడు ఎకరాకు రూ.38 వేలు బీమా కింద పరిహారం అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాగండ్ల విఎఎ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

పంగులూరు : కౌలు రైతులందరూ తప్పనిసరిగా పంట హక్కు పత్రాలు పొందాలని ఎఒ డి సుబ్బారెడ్డి కోరారు. మండలంలోని ఆరికట్లవారి పాలెం, ముప్పవరం గ్రామాల్లో రైతులతో ఆయన మాట్లాడారు. పంట హక్కు పత్రాలు పొందడం వలన పంట నష్టపరిహారాలు, విత్తనాల సబ్సిడీ, పంట ఉత్పత్తులు అమ్ముకోవడానికి దోహద పడతాయని అన్నారు. కార్యక్రమంలో విఎఎ గోపికృష్ణ పాల్గొన్నారు.

చెరుకుపల్లి : వరి వెద సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలని ఎఒ ఎండి ఫరూక్ అన్నారు. మండలంలోని కావూరు, ఆరుంబాక గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. వెద పద్ధతిలో సాగు చేసిన వరి పంటలో మూడు నుండి ఐదు రోజులు మధ్య గడ్డి మందు పిచికారీ చేయాలని తెలిపారు.

వేమూరు : అన్నదాత సుఖీభవ పథకం కింద గ్రీవెన్స్ అర్హత కలిగిన రైతులు ఈనెల 23లోగా మ్యుటేషన్, ఆన్లైన్, డెత్ క్లెయిమ్స్‌తో పాటు ఉన్న కారణాలు సరి చేసుకోవాలని ఎఒ ప్రేమ్ సాగర్ సూచించారు. మండలంలోని పెరవలి, పెరవలిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

రేపల్లె : రైతులకు అందుబాటులో వ్యవసాయాధికారులు ఉంటూ సాగులో కలిగే సందేహాలు నివృత్తి చేయాలని ఎడిఎ అద్దేపల్లి లక్ష్మి చెప్పారు. మండలంలోని కైతేపల్లి, పోటుమెరక గ్రామాల్లో మంగళవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎఒ మహేష్ బాబు, విఆర్ఒ రాంబాబు, ఎఇఒ సుమంత్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రేపల్లె ఎడిఎ లక్ష్మి

మార్టూరులో దొంగల బీభత్సం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మార్టూరు కొణిదెన రోడ్డులోని అమ్మ ఆశ్రమం సమీపంలోని ఓ ఇంట్లో దొంగలు తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. స్థానికంగా నివాసం ఉంటున్న కొండమూది వెంకట కోటేశ్వరరావు, కళ్యాణి దంపతులు ఇంటికి తాళం వేసి కాశీ పర్యటనకు వెళ్లారు. ఇది గమనించిన గుర్తు తెలియని ఆగంతకులు ఇంటి ఆవరణలోని సిసి కెమెరా వైర్లు కత్తిరించి ఇంటి తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించారు. యదేచ్ఛగా చోరీకి పాల్పడ్డారు. మంగళవారం ఉదయం వారి సమీప బంధువు ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటం గమనించి డయల్ 100కు సమాచారం ఇచ్చారు. మార్టూరు పోలీసులు చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీంను రంగంలోకి దించారు.

చిందర వందరగా పడి ఉన్న వస్తువులు

ఇంటి యజమానులు కాశీ నుంచి వస్తే గాని ఎంత మొత్తం చోరీకి గురైందో తెలుస్తుందని పోలీసులు తెలిపారు. వైన్ షాపులతో నిత్యం కళకళలాడే కొణిదెన రోడ్డులో అగంతకులు చోరీకి తెగబడటం పట్ల స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

పాఠశాల హెర్బల్ గార్డెన్ పరిశీలన

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని ధర్మవరం జెడ్పి ఉన్నత పాఠశాల, శంఖవరప్పాడు జెడ్పి హైస్కూల్లో ఉన్న స్కూల్ హెర్బల్ గార్డెన్‌ను నేషనల్ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు (ఎన్ఎంపిబి) అధికారుల బృందం మంగళవారం పరిశీలించారు. ఇండియా ఎంపవర్మెంట్ అండ్ ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ శ్రద్ధతో నిర్వహిస్తోంది. నేషనల్ మెడిసిన్ ప్లాంట్ బోర్డు టీం డాక్టర్ యువిఎం చంద్రశేఖర్, ప్రాజెక్ట్ మేనేజర్ ఎన్ఎంపిబి రీజినల్ సెంటర్ సదరన్ రీసన్ పి చిరంజీవి, కన్సల్టెంట్ ఎన్ఎంపిపి రీజినల్ సెంటర్ బృందం సభ్యులు విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఆయుర్వేద ఔషధ మొక్కలపై అవగాహన కలిగించారు. విద్యార్థులు చూపిన ఆసక్తి, గార్డెన్ నిర్వహణలో విద్యార్థుల భాగస్వామ్యం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బృందం సభ్యులు మాట్లాడుతూ 'ఈ తరం విద్యార్థులు ఔషధ మొక్కల విలువను తెలుసుకోవడం ఎంతో అవసరం. ఇటువంటి హెర్బల్ గార్డెన్లు విద్యార్థులలో ప్రకృతి, ఆరోగ్యం పట్ల ప్రేమను పెంచుతాయి. ఇది భవిష్యత్తులో సమాజానికి ఆరోగ్యాన్ని అందించే మార్గంగా మారుతుంది.' అని పేర్కొన్నారు. హెచ్ఎం ఎ శ్రీనివాసరావు మాట్లాడుతూ 'మన పూర్వీకులు ఔషధ మొక్కలతో జీవించి ఆరోగ్యంగా ఉన్నారు. నేటి తరం వారికి ఆ అవగాహన తగ్గిపోయింది. ఈ సమయంలో స్కూళ్లలో హెర్బల్ గార్డెన్లను ఏర్పాటు చేయడం అనేది వినూత్న

పరిశీలిస్తున్న నేషనల్ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు బృందం

ప్రయత్నం. ప్రతి విద్యార్థికి కనీసం కొన్ని ఔషధ మొక్కలపై పరిజ్ఞానం కలిగి ఉండే విధంగా తిరగతుల్లో అవగాహన కొనసాగిస్తామని తెలిపారు. గార్డెన్లో తులసి, అశ్వగంధ, నల్లేరు, మల్లె, సన్నజాజి, లెమన్ గ్రాస్, నిమ్మ, ఉసిరి, అడ్డపత్రి వంటి 30 రకాల ఔషధ మొక్కలు నాటి, వాటిని విద్యార్థుల సహకారంతో పరిరక్షిస్తున్నట్లు తెలిపారు. మొక్కల నియమిత సంరక్షణ, వాటి ఔషధ ప్రయోజనాలపై సమాచారం కల్పించడం, రోజువారీ గమనికలు రాయడం వంటివాటి ద్వారా విద్యార్థులకు అనుభవాత్మకమైన విజ్ఞానం అందుతోంది. ఐఈఈఆర్డి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బత్తుల కిరణ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పాఠశాల స్థాయిలోనే ఔషధ మొక్కల పట్ల అవగాహన కల్పించాలన్నదే తమ లక్ష్యం అన్నారు. దీనివల్ల ప్రకృతిని ప్రేమించే తరం పెరుగుతుందని అన్నారు. ఈ ప్రయత్నాన్ని మరిన్ని జిల్లాల్లో విస్తరించాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామని తెలిపారు.

నాగండ్లలో అవయవ దానం

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని నాగాండ్లకు చెందిన కోట నాగేశ్వరరావు అనే వ్యాపారి మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులు ఆయన భౌతికయాని, నాగేశ్వరరావు కంటి కార్నియాను దానం చేశారు. నాగేశ్వరరావు బిజెపి నాయకుడిగా కొనసాగారు. ఆయన భార్య లక్ష్మి కుమారి, కుమారులు శ్రీనివాస్, వంశీకృష్ణ ఆధ్వర్యంలో గుంటూరు పెద్దకాకానికి చెందిన శంకర్ నేత్ర వైద్యశాల వైద్యులు వచ్చి కంటి కార్నియా సేకరించారు. కాటూరి మెడికల్ కాలేజీకి ఆయన భౌతికయాన్ని కుటుంబ సభ్యులు దానం చేశారు. అవయవ దానం చేసిన కుటుంబ సభ్యులను ఇంకొల్లు అవయవ దాన కమిటీ సభ్యులు జట్టి వెంకటేశ్వర్లు, సోమేపల్లి రామ్మోహన్రావు, మాజీ జెడ్పిటిసి వీరగంధం ఆంజనేయులు, న్యాయవాది రావి సత్యనారాయణ, రావి శ్రీనివాసరావు, రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు అభినందించారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని అలవలపాడుకు చెందిన అలవల అనంతరెడ్డి గేదె విద్యుత్ ఎర్త్ వైర్ తగిలి మృతి చెందినది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామంలోని ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్లు గుండా విద్యుత్తు ప్రసారమైంది. ఈ ట్రాన్స్‌ఫార్మర్ వైపుగా గేదె వెళుతూ వైరు తగిలి విద్యుత్ షాక్‌కు గురైంది. రూ.50వేల విలువైన గేదె మృతి చెందడంతో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్లకు విద్యుత్తు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్టిఫిషియల్ స్టిఫ్‌నెస్‌పై అతిథి ఉపన్యాసం

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఫార్మసీ కాలేజీలో ఆర్టిఫిషియల్ స్టిఫ్‌నెస్‌పై గెస్ట్ లెక్చర్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ వివి నాగేశ్వరరావు తెలిపారు. మానవ శరీరంలో వాటి ప్రాధన్యత గూర్చి తెలిపారు. మానవ శరీరంలో రక్త నాళాలు గట్టి పడటానికి గల కారణాలు, వాటి వలన కలిగే దుష్పరిమాణాలు తెలిపారు. క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం, శరీరానికి తగినంత వ్యాయామం చేయటం వలన రక్త నాళాలు గట్టి పడకుండా నివారించ వచ్చని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, అధ్యాపకులు, బి ఫార్మసి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ విజయమ్మ

ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - బాపట్ల

మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు జిల్లాలో వైద్యాధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ అన్నారు. విస్తరణ శిక్షణా కేంద్రం (ఈటిసి)లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇమ్యు నైజేషన్‌పై ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, సామాజిక వైద్యారోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రుల వైద్యాధికారు లకు 3రోజులు పాటు శిక్షణలో ఆమె మాట్లాడారు. జిల్లా వైద్య ఆరోగ్య విభాగం అధికారుల సహాయ సహకారాలు తీసుకోవాలని సూచించారు. ఇమ్యు నైజేషన్ అధికారి డాక్టర్ రత్నం మన్మోహన్, డబ్ల్యుహెచ్ఒ సర్వేలెన్సు అధికారి డాక్టర్ మౌనిక, సిహెచ్ఒ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు భద్రయ్య మృతి

ప్రజాశక్తి - చిన్నగంజాం

మండలంలోని మోటుపల్లి, రుద్రమాంబపురంకు చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు భద్రయ్య మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల సంతాపం తెలిపారు. నిబద్ధత కలిగిన మంచి నాయకున్ని కోల్పోయామని అన్నారు. ఆయన మరణం తెలుగుదేశంకు, కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా భద్రయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఏలూరి ఫోన్లో పరామర్శిం చారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షులు పొద వీరయ్య, ఏలూరి క్యాంపు కార్యాలయం ప్రతినిధులు గ్రామానికి వెళ్లి బద్రయ్య మృత దేహానికి నివాళులర్పించారు.

ఆరేళ్ల జైలు శిక్ష

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని కనగాల గ్రామానికి చెందిన అద్దంకి గంగాధరరావుకు కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం మంగళా పురం గ్రామానికి చెందిన జంపాని వెంకటేశ్వరరావు 3వ కుమార్తె లక్ష్మీ రేఖను ఇచ్చి వివాహం జరిపించారు. వారికి ఒక కుమార్తె జన్మించిన అనంతరం అధిక కట్నం కోసం ఆమెను భర్త, అత్త, మామలు మల్లేశ్వరి, తిరుపతి రాములు వేధింపులకు గురి చేశారు. శారీరకంగా, మానసికంగా హిం సించడంతో ఆ వేధింపులు తాళలేక 2018 జూన్ 22న ఆమె ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతురాలి తండ్రి జంపాని వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ జి రాజేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ముద్దాయిలను కోర్టుకు హాజరుపర్చగా కేసు విచారణ చేశారు. విచారణ అనంతరం మృతురాలి భర్త అద్దంకి గంగా ధరరావును నిందితునిగా పేర్కొంటూ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు శిక్ష విధించినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.

మాట్లాడుతున్నే ప్రెస్ క్లబ్ నాయకులు

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు కోరారు. పట్టణంలోని ఎన్జీఓ హోంలో జరిగిన జిల్లా ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకున్న కలెక్టర్ వెంకట మురళికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్‌కు శాశ్వత భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్ రైల్వే పాసులు పునరుద్ధరించాలని కోరుతూ ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశామని అన్నారు. సమావేశంలో బండ్రెడ్డి గోపి, సభ్యులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే 'పి4' లక్ష్యం

ప్రజాశక్తి - పర్చూరు

పేదరిక నిర్మూలనే పీ4 లక్ష్యమని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న పేర్కొన్నారు. జీరో పావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా మండలంలోని నూతలపా డులో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. స్వర్ణాంధ్ర 2047 దార్శనిక కార్యక్రమం కింద ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అత్యంత సంపన్నులైన 10శాతం మంది పేద కుటుంబాల్లో దిగువనున్న 20శాతం మంది పేదలకు మద్దతు ఇవ్వడం ప్రోత్సహించడం ద్వారా సామాజిక, ఆర్థిక అంతరాన్ని తగ్గించే లక్ష్యంతో రూపుదిద్దుకుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్, డిప్యూటీ ఎంపిడిఒ కె సత్యనారాయణ, తహశీల్దారు బ్రహ్మయ్య, నూతలపాడు సర్పంచ్ పాల్గొన్నారు.

అద్దంకి : మండలంలోని బొమ్మనంపాడు సచివాల యంలో జరిగిన గ్రామ సభలో ఎంపిడిఒ బి సింగయ్య మాట్లాడారు. పి 4 విధానంపై బంగారు కుటుంబాలు, మార్గదర్శులకు అవగాహన కల్పించారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శుల అర్హతలను పున పరిశీలించారు. బంగారు కుటుంబాల అవసరాలను

నగరంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ రామలక్ష్మి

విశ్లేషణ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు సర్పంచ్, ఎంపీటీసీ పాల్గొన్నారు.

రేపల్లె : పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని అరవపల్లిలో గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

నగరం : స్థానిక పంచాయితీ కార్యాలయంలో పీ4 గ్రామసభ నిర్వహించారు. రేపల్లె ఆర్‌డిఒ రామలక్ష్మి మాట్లాడారు. హాజరైన 43 బంగారు కుటుంబాలు, ఆరుగురు మార్గదర్శులతో ఆమె చర్చించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బి శ్రీనివాసరావు, తహశీల్దార్ నాంచారయ్య, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

రేణింగవరం పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని రేణింగవరం జెడ్‌పి ఉన్నత పాఠశాలకు విద్యాదాత, అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ రూ.50వేలు విలువచేసే కంప్యూటర్‌ను మంగళవారం బహుకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థులు శాస్త్రీయంగా అభివృద్ధి చెందాలంటే కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఉన్నత పాఠశాలగా మారిన రేణింగవరం పాఠశాలకు కంప్యూటర్ ఎంతో అవసరమని భావించి అందజేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల హెచ్ఎం సంధిరెడ్డి శ్రీహరి మాట్లాడుతూ కార్పొరేటు పాఠశాలలకు దీటుగా తయారు చేయవచ్చని

కంప్యూటర్‌ను బహుకరిస్తున్న వడ్డవల్లి వీరనారాయణ

అన్నారు. ఈ సందర్భంగా వడ్డవల్లి వీరనారాయణను ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శ్రీనివాసరావు, వెంకటే శ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

బాలికోన్నత పాఠశాలకు పిఇటి నియామకం

ప్రజాశక్తి - బాపట్ల

శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చొరవతో పట్టణంలోని సరస్వతి స్మారక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు పిఈటిని నియమించారు. బాలికలకు వ్యాయామ ఉపాధ్యాయులు లేకపోవడంతో ఎమ్మెల్యే చొరవతో విద్యార్థినుల కోరిక మేరకు తమ సొంత నిధులతో జీతం చెల్లించే విధంగా పిఈటిని నియమిం చారు. ఈ నెల 10న సరస్వతి మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల్లో జరిగిన తల్లి, దండ్రులు, ఉపాధ్యా యుల ఆత్మీయ సమావేశానికి హాజరైన ఆయన విద్యా ర్థులకు ఇచ్చిన హామీ మేరకు వ్యాయామ ఉపాధ్యా యురాలికి ప్రతి నెల జీతం తామే భరించే విధంగా

విద్యార్థులతో మహిళా పిఈటి

నియమించినట్లు పాఠశాల హెచ్ఎం తెలిపారు. మాట ఇచ్చిన వెంటనే పిఇటిని నియమించి చదువులపట్ల ఆయనకున్న దాతృత్వాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు.

చెత్త రహిత పట్టణాల్లో బాపట్లకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - బాపట్ల

చెత్త రహిత పట్టణాల్లో బాపట్ల పట్టణం మొదటి స్థానం సాధించిందని మున్సిపల్ కమిషనర్ జి రఘునా థరెడ్డి విలేకరులకు తెలిపారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా బాపట్ల పురపాలక సంఘం రాష్ట్ర స్థాయిలో 28వ స్థానంలో నిలిచిందని అన్నారు. అందుకు కృషిచేసిన పట్టణ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశాలతో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సారధ్యంలో పట్టణాన్ని మరింత పరిశుభ్రతగా తీర్చి దిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రధానంగా ప్రజలు తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలు వేరు చేయడం, చెత్తను రోడ్లపై, డ్రైనేజీల్లో వేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు విధిగా అందజేసే విధంగా అవగాహన కల్పిస్తామని అన్నారు. అదేవిధంగా పట్టణంలో పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించి ప్లాస్టిక్ రహిత బాపట్లగా తీర్చిదిద్దుకోవల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.

సిబ్బంది స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు

ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల దుకాణాలపై దాడులు

పట్టణంలో ప్లాస్టిక్‌ను సమూలంగా నిర్మూలించేందుకు ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల విక్రేతల దుకాణాలపై తమ సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారని అన్నారు. అందులో భాగంగా పట్టణంలో ఓ దుకాణంలో నుండి కిలోల కొద్ది ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు స్వాధీనం చేసుకున్నారని అన్నారు. దాడుల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నజీర్, కరుణ, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో జివికెసి స్వామి దయానంద సేవాశ్రమం నందు గల విద్యార్థులకు నోట్ పుస్తకాలు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ సేవాశ్రమ నందు గల విద్యార్థులకు తమ సంఘ కార్యక్రమాల్లో మొదటి ప్రాధాన్యతగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పి ఉన్నత పాఠశాల పిడి జడ దేవబిక్షం, సంఘ కార్యదర్శి నాగాంజనే యులు, నాగరాజు, శేఖర్ బాబు, శరత్ బాబు, మురళీ కృష్ణ, కరణం మురళీ, వేణు, సుబ్రహ్మణ్యం, లక్ష్మి పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

వర్షాలకు నీట మునిగిన ఇళ్లకు చెందిన పేదలకు ఎమ్మెల్యే కొండయ్య ఆదేశాల మేరకు ఒక్కొక్క కుటుంబానికి 15కేజీల బియ్యం చొప్పున బియ్యం అందజేశారు. మండలంలోని దేశాయిపేట నవజ్యోతి యానాది కాలనీలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పూరిళ్లు నీట మునిగాయి. హౌసింగ్ ఎఇ శ్రీనివాసరావు, టిడిపి నాయకులు 24 కుటుంబాలకు ఒక్కొక్కరికి 15 కేజీలు బియ్యం అందజేశారు. 100 మందికి భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాసిక వీరభద్రయ్య, విఆర్ఓ కృష్ణవేణ, టిడిపి నాయకులు పిచ్చుక వెంకట సుబ్బారావు, బండారు బాలాజీ, చెన్నంశెట్టి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న చేనేతలు

చేనేతల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులం దరికి నేతన్న నేస్తం, ఉచిత కరెంట్ పథకం అమలు చేయాలని ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం నాయకులు మర్రివాడ వెంకటరావు డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళ వారం నిరసన తెలిపి వినతి పత్రం అందజేసారు. గతంలో అమలులో ఉన్న నేతన్న నేస్తం పథకం ద్వారా చేనేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు ఇవ్వాలని కోరారు. నేడు అధికారంలో ఉన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రూ.36 వేలకు పెంచి అర్హులైన చేనేత కార్మికులకు ఇవ్వాలని కోరారు. చేనేత కార్మికుల పెన్షన్ రూ.4వేల నుండి రూ.6వేలకు పెంచాలని, అచ్చులు అతకడం, పడుగులు చేయడం, చిలపలు చుట్టే ఉపవృత్తులు వారందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి చేనేత సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గొట్టుముక్కల బాలాజీ, కౌతరపు సీతారామ య్య, ఒరుగంటి వీరప్రసాద్, కౌతరపు వెంకటరమణ, కె రామకృష్ణ, గోలి వీరరాఘవయ్య, దివి హేమాద్రి, కోటేశ్వర రావు, వీర మోహన్ రావు, పంచమర్తి శ్రీను పాల్గొన్నారు.

అద్దంకమ్మకు ఆషాడ ఉత్సవాలు

ప్రజాశక్తి - పర్చూరు

మండల కేంద్రమైన పర్చూరులో శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారికి స్థానిక తూర్పు బజారు రామాలయం ప్రాంతానికి చెందిన మహిళా భక్తులు అమ్మవారికి సారె, చీర, గాజులు, కుంకుమ మంగళవారం సమర్పించారు.

మాట్లాడుతున్న స్వయద్ హనీఫ్

ట్రిపుల్ ఐటి కళాశాలను

దూబగుంట్లలోనే నిర్మించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్

ప్రజాశక్తి -పామూరు

ట్రిపుల్ ఐటి కళాశాలను పామూరు మండలం దూబగుంట్ల గ్రామంలో గతంలో శంకుస్థాపన చేసిన ప్రాంతంలోనే నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. సిపిఎం కార్యవర్గ సమావేశం స్థానిక సుందరయ్య భవనంలో సయ్యద్ గౌస్ బాషా అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ రాజకీయాలు మారినప్పుడు మండలానికి వచ్చిన అభివద్ధి పనులు మారిపోతున్నయని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో పామూరు మండలం దూబగుంట్ల గ్రామంలో ట్రిపుల్ ఐటి కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పటి ఎమ్మెల్యే కదిరి బాబూరావు హయాంలో పనులు జరగక పోవడం దురదష్టకమన్నారు. అనంతరం వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినట్లు తెలిపారు. కనిగిరిగా ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ గెలుపొందినట్లు తెలిపారు. మధుసూదన్‌యాదవ్ చంద్రబాబు నాయుడు ట్రిపుల్ ఐటి కళాశాలకు చేసిన శంకుస్థాపనను రద్దు చేసి కనిగిరి మండలం బల్లిపల్లి ప్రాంతంలో నిర్మించేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. రాజకీయాల అతీతంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో దూబగుంట ప్రాంతంలో శంకు స్థాపన చేసిన ప్రాంతంలోనే నిర్మిం చాలన్నారు. లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హనీఫ్ హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన పూర్తయినప్పటికీ ట్రిపుల్ ఐటి కళాశాల గురించి ఎందుకు మాట్లాడం లేదని ఆయన ప్రశ్నించారు. పామూరు మండల నాయకులు ట్రిపుల్ ఐటి కళాశాల గురించి మాట్లాడాలన్నారు. ట్రిపుల్ ఐటి కళాశాల కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి, పాదయాత్ర చేపట్టి అంచలంచెలుగా పోరాటాలు నిర్వహించాలని సమావేశంలో తీర్మా నించినట్లు హనీఫ్ తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ఖాదర్ బాషా, బి.నాగేశ్వరరావు, ఎం. విఠల్ రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రమజీవుల ఆశాజ్యోతి అచ్యుతానందన్

నివాళులర్పించిన పలువురు నేతలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత ప్రజా పోరాటాల్లో ఆరితేరిన కమ్యూనిస్టు యోధుడు, శ్రమజీవుల పక్షపాతి కేరళ మాజీ ముఖ్యమంత్రి, మార్క్సిస్టు యోధుడు విఎస్. అచ్యుతానందన్ జీవితం కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రేరణగా నిలుస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో అచ్యుతానందన్ చిత్ర పటానికి మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వై. సిద్ధయ్య మాట్లాడుతూ అచ్యుతానందన్ భూసంస్కరణలు, సామాజిక న్యాయంతో పాటు సమాజంలోని వివిధ అసమానతల నిర్మూలన కోసం నిరంతరం పోరాడిన వామపక్ష నేతగా కొనియాడారు. ఐదేళ్లపాటు కేరళ ముఖ్యమంత్రిని పనిచేసిన్లు తెలిపారు. ఆ రాష్ట్ర అసెంబ్లీకి ఏడుసార్లు ఎన్నికైనట్లు తెలిపారు. రెండు శాసన సభలో విపక్ష నేతగా కొనసాగారని గుర్తు చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)లో చీలిక రాగా సిపిఎంను స్థాపించిన 32 మంది కీలక

నివాళులర్పిస్తున్న నేతులు

నేతల్లో అచ్యుతానందన్ ఒకరని తెలిపారు. కేరళలో ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన అచ్యుతానందన్ పేదరికం వల్ల ఏడో తరగతి వరకే విద్యాభ్యాసం కొనసాగించారన్నారు. చిన్న వయసులోనే తల్లి దండ్రులను పోగొట్టుకున్న ఆయన టైలరింగ్ పనిలో సహాయకుడిగా, కొబ్బరి పీచు కార్మికుడిగా జీవనం సాగించారన్నారు. 17 ఏళ్ల వయసులో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో అడుగు పెట్టిన ఆయన దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ పాల్గొన్నారన్నారు. ట్రావెన్కోర్ సంస్థానంలో కొనసాగిన భూ పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ వర్గ పోరాటం ద్వారానే బలమైన కార్మిక ఉద్యమం నిర్మించగలమని అచ్యుతానందన్ రుజువు చేశారన్నారు ఆయన చివరి శ్వాస వరకూ ఉద్యమం కోసం పనిచేసిన యోధునిగా కీర్తించబడ్డారన్నారు. కార్పొరేట్ శక్తులను ఎదిరించడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ అచ్యుతా నందన్ జీవితంలో ఆద్యంతం పోరాటాలే కనిపిస్తాయన్నారు. బాల్యంలో పేదరికంతో, యుక్త వయసులో ఆంగ్లేయ పాలకులతో, స్వాతంత్ర్యం అనంతరం భూ సంస్కరణల కోసం, అవినీతికి వ్యతిరేకంగా సమరం సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, ఎం.రమేష్, జిల్లా కమిటీ సభ్యులు జె.జయంతిబాబు , కాలం సుబ్బారావు, పూసపాటి వెంకట్రావు, బి. రఘురామ్, జి.రమేష్, కంకణాల రమాదేవి , వి.బాలకోటయ్య, నాయకులు పెంట్యాల హనుమంతరావు, జి.శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు ఎన్.వీరాస్వామి, తంబి శ్రీనివాసులు, దామా శ్రీనివాసులు, టి.మహేష్, జి.శేషయ్య,సిహెచ్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-దర్శి : స్థానిక బిఆర్. అంబేద్కర్ గురుకులం (బాలురు) పాఠశాల, కళాశాలలో పదో తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎన్.మీరా సాహెబ్ ఓ ప్రకటనలో తెలిపారు. పదో తరగతిలో ప్రవేశానికి 9వ తరగతి పూర్తి చేసిన 60 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో 50 శాతం మార్కులు సాధించిన వారు సీనియర్ ఇంటర్‌లో చేరేందుకు అర్హులని తెలిపారు.

తొలగించిన ఫ్లెక్సీలను పరిశీలిస్తున్న కార్పొరేటర్లు

ఒంగోలులో మళ్లీ ఫ్లెక్సీల రగడ

- హరిహర వీరమల్లు ఫ్లెక్సీలు తొలగింపు
- కమిషనర్‌తో కార్పొరేటర్ల వాగ్వివాదం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలో మళ్లీ ఫ్లెక్సీల రగడ మొదలైంది. సినీ నటుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నటించిన హరహర వీరమల్లు ఫ్లెక్సీల తొలగింపు వివాదానికి దారి తీసింది. పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా ఈనెల 24న విడుదల కానుంది. దీంతో హరిహర వీరమల్లు సినిమాకు వచ్చే జనసేన నాయకులు , వీర మహిళలు, ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బాలినేని అభిమానులు ఒంగోలు నగరంలో పలుచోట్ల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలను కార్పొరేషన్ అధికారులు మంగళవారం తొలగించి కార్పొరేషన్ కార్యాలయానికి తరలించారు. ఈ విషయం గురించి తెలుసుకున్న జనసేన పార్టీ కార్పొరేటర్లు మాలగా రమేష్ ,వెలనాటి మాధవరావు, ఈదర వెంకట సురేష్ బాబు, యనమదల నాగరాజు, జనసేన నాయకులు కమిషనర్ ఛాంబర్‌కు చేరుకొని కమిషనర్ వెంకటేశ్వర రావుతో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్పొరేటర్ మలగా రమేష్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో అనేక ఫ్లెక్సీలు ఉంటే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలు ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. కావాలని జనసేన పార్టీ ఫ్లెక్సీలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. అందరికీ ఒకే పద్ధతి పాటిం చాలన్నారు. మరొకసారి ఉపముఖ్యమంత్రి ఫ్లెక్సీలను తొలగిస్తే సహించబోమని హెచ్చరించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద పెట్టిన ఓ ఫ్లెక్సీని కార్పొరేటర్లు భుజాలపె తీసుకెళ్లి బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు.

ట్రాఫిక్‌కు అడ్డం లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలి

కమిషనర్ వెంకటేశ్వరరావు

ట్రాఫిక్‌కు అడ్డం లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ వెంకటేశ్వరరావు సూచించారు. జనసేన పార్టీ ఫ్లెక్సీలను కావాలని తీయలేదని, ట్రాఫిక్ అడ్డంగా ఉండడంతో అధికారులు తొలగించి ఉంటారని తెలియజేశారు. డివైడర్లపై ఫ్లెక్సీలను అనుమతించడం లేదని తెలిపారు. జనసేన నాయకుల ఫ్లెక్సీలను ఎవరు తొలగించారనే విషయంపై విచారిస్తామని కమిషనర్ తెలిపారు.

మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్

కార్మికుల సమ్మె తాత్కాలిక విరమణ

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

మున్సిపల్ ఇంజినీరింగ్, పారిశుధ్య కార్మిక సంఘం (సిఐటియు) నేతలు, మున్సిపల్ శాఖా మంత్రి, రాష్ట్ర స్థాయి అధికారుల చర్చల నేపథ్యంలో సమ్మెను తాత్కాలికంగా విరమించినట్లు సంఘ నాయకులు మంగళవారం పకటించారు. తొలుత కార్మికులు కార్పొరేషన్ వద్ద నుంచి ప్రకాశం భవనం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన శిబిరం వద్దకు వచ్చిన కమిషనర్ కె.వెంకటేశ్వరరావు నేతలకు ప్రభుత్వం తరపున రాయబారం నడపడంతో సమ్మె వాయిదా వేస్తున్నామని తెలిపారు. హామీలు నెరవేర్చకుంటే ఆగస్టు 5 నుంచి మరో పోరాటం చేయాల్సి వస్తుందని నాయకులు హెచ్చరించారు. సమ్మెలో భాగంగా మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి ప్రకాశం భవనం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్

కార్మికులతో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

మాట్లాడుతూ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. పారిశుధ్య కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని స్వచ్ఛంగా ఉంచే మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచినట్టే పెంచి, కుటుంబ పోషణకు కూడా సరిపోని స్థితిలో ఉంచారని విమర్శించారు. గత ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.75,000 అందించాలన్నారు. రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిఐటియు నగర కార్యదర్శి టి. మహేష్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో పనిచేసిన కార్మికులను ఖాళీ పోస్టుల్లో నియమించు కోవాలన్నారు. రోజువారీ వేతనం రూ. 600లకు పెంచి నెలకు రూ.18,000 వేతనం ఇవ్వాలని కోరారు. సందర్భంగా ఒంగోలు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు శిబిరం వద్ద కార్మికులను కలిసి కోవిడ్ కార్మికులకు రూ. 15,000 వేతనం చెల్లిస్తామని, ఖాళీగా ఉన్న ఆప్కాస్ స్థానాల్లో నియామకాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి.నరసింహ, తేల విజయమ్మ, కె. గోపి, ఎం. బాబు, ఆర్. శ్రీనివాసరావు, కె. వెంకటేశ్వర్లు, బుట్టి బాబు, ఎం. లక్ష్మీకాంతం, కె. మోహన్, రవణ, భారతి, బి. సుబ్బారావు, డి. శాంతి, యూనియన్ రాష్ట్ర నాయకురాలు కె. సామ్రాజ్యం, కొర్నిపాటి మోహన్‌రావు, బి. కోటేశ్వరరావు, వాటర్ వర్క్స్ కార్మికులు కె. మోహన్, ప్రతాప్, కే. వెంకట్రావు, శ్రీదేవి, దేవయ్య, రజిని పాల్గొన్నారు.